ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

నగరంలో మరో పర్యాయం మహత్తరావకాశాన్ని వినియోగించుకోండి. ఉత్తర, దక్షిణ దేశములు మరియు సెంట్రల్ ప్రావిన్సుల పర్యటించిన తర్వాత ప్రఖ్యాతిగాంచిన శ్రీ సాయిబాబ ప్రసన్న- అనుభవజ్ఞుడైన జ్యోతిష్య హస్త సాముద్రిక వేత్త మరియు తన ఆత్మశక్తిచే ముఖం చూచి మీ భవిష్యత్ చెప్పుటలో నిపుణుల ఒక పర్యాయం దర్శించి మీ జీవిత సమస్యల పరిష్కారం చేసుకోండి.
రూమ్ నెం. 41, హోటల్ బృందావన్, హైద్రాబాద్
ఫోన్: 44681
గమనిక: 12-2-67 ఆదివారం సాయంత్రం విమానంలో బెంగుళూరుకు బయలుదేరు చున్నాడు ఆ రోజు సా॥ 6గంటలలోపు అవకాశాన్ని వినియోగించుకోండి
(B.A.P.)

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * *

Regd. H. 309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

PHONE: 45275
BUG NASH TO KILL BUGS
Spray BUG NASH
BHARAT CHEMICAL & DRUG HOUSE
Nagpal Talkies Road Hyd-2 A.P.

111650

సంపుటి 7 : సంచిక 126 ★ సికిందరాబాద్ 7-2-1967 మంగళవారం ★ 6 పేజీలు : 10 పైసలు

చైనా అధ్యక్షుడు లీషావ్ చీ, పార్టీ కార్యదర్శి చెంగ్ ల పదవీచ్యుతి

పెకింగ్‌లో రాయబార వర్గాలద్వారా తెలిసినట్టు జపాన్ పత్రికల వెల్లడి

టిబెట్‌తో సహా నైరుతి దిక్కున పెక్కు ప్రాంతాలతో మావో వ్యతిరేకుల విజృంభణ

టోక్యో, ఫిబ్రవరి 6 (ఎ.పి., రాయిటర్ ఎ ఎఫ్ పి)

కొంత కాలంగా అవమానాలకు, నిశిత విమర్శకు గురైన చైనా అధ్యక్షుడు లీషావ్ చీ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి చెంగ్ నియావో-పింగ్ ఉభయులూ పదవీ భ్రష్టులైనట్టు దౌత్యవర్గాలవారి ద్వారా తెలుస్తున్నదని పెకింగ్ నుండి జపాన్ విలేకరులు వార్తలు పంపారు.

మావోసేటుంగ్ తనకు "ప్రధాన శత్రువులు"గా పరిగణిస్తున్న లీషావ్ చీ, చెంగ్ నియావో-పింగ్‌ల పదవీచ్యుతి గురించి "యోముది", "అపాహిషిబుస్" పత్రికల విలేకరులు పెకింగ్ నుండి పంపినవార్తలలో, వారిద్దరూ ఎప్పుడు, ఏ విధంగా పదవీభ్రష్టులైనదీ దౌత్యవర్గాలవారు వివరించ లేదని పేర్కొన్నారు.

చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సర్వసభ్య సమావేశం గత ఆగస్టులో జరిగినప్పుడు చెంగ్ నియావో పింగ్‌ను ప్రధాన కార్యదర్శి పదవి నుండి బహిష్కరించి ఉండవచ్చునని భావించడం జరుగుతున్నది.

చైనా అధ్యక్షుడు లీషావ్‌చీకి ఎప్పుడు పదవీచ్యుతి కలిగినదికూడా తెలియడంలేదు. దేశానికి అధ్యక్షుడిని ఎన్నుకునే అధికారం నేషనల్ పీపుల్స్ కాంగ్రెసుకు మాత్రమే ఉన్నది. ఈ సంస్థ 1965 సంవత్సరం తర్వాత సమావేశమైనట్టు ఎన్నడూ వార్త వెలువడలేదు.

లీషావ్‌చీ, పార్టీలో తన పదవినీ, రాజ్యాధినేత పదవినీ రెండూ కోల్పోయారని "యోముది" పత్రిక విలేకరి నిర్దిష్టంగా తెలియచేసారు.

ఏమైనప్పటికీ, లీషావ్‌చీ కాని, చెంగ్ నియావో-పింగ్ కాని గత నవంబరు నుండి తమ అధికారాలను బహిరంగంగా చెలాయించినట్టు రుజువులేదు.

నైరుతి ప్రాంతం మావో వ్యతిరేకుల కైవసం

టిబెట్ యునాన్ మొదలగు ప్రాంతాలు గల నైరుతి చైనా మావో వ్యతిరేకుల అధినంలో ఉన్నట్టునవ చైనా వార్తా సంస్థ ప్రకటించినది.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో కమ్యూనిస్టులకు బలమైన స్థావరంగా ఉన్న యునాన్ నైరుతి చైనాలోనే ఉన్నది.

నైరుతి చైనాలో పాక్షిక యంత్రాంగమంతా ఇంకా మావో వ్యతిరేకుల అధినంలోనే ఉన్నట్టు నవచైనా వార్తా సంస్థ ప్రకటించినది.

క్వీచో రాష్ట్రంలో చైనా కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రకమిటీ అభివృద్ధి విరోధక బూర్జువా పంథాను అనుసరిస్తున్నదనీ, ఈ రాష్ట్రంలో మావో అనుకూల వర్గాల ప్రధాన కార్యాలయం జారీచేసిన ప్రకటనలో వివరించారు.

క్వీచో, యునాన్, సెచ్వాన్, టిబెటన్ రాష్ట్రాలకు కలిపి నైరుతి మండలంగా వ్యవహరిస్తారు.

రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ జారీచేసిన ప్రకటనలన్నీ రద్దయినట్టు మావో అనుకూలుల ప్రధాన కార్యాలయం ప్రకటించినది.

ఈ నెల 3వతేదీన క్వీచో రాష్ట్రంలో అధికారం హస్తగతం చేసుకున్న తరువాత శ్రామిక విప్లవ వీరుల సర్వాధిపత్య కార్యాలయం (మావో అనుకూలవర్గం) పై విధంగా ప్రకటించినది.

షాంఘైలో కమ్యూన్ ఏర్పాటు

చైనాలోని నగరాలన్నిటికంటె పెద్దదైన షాంఘైనగరంలో పరిపాలనను.

(మిగతా 8వ పేజీలో)

ధాన్యాలను కూడా దింపబోమని బొంబాయి రేవుపైలట్ల ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

ఇకముందు ఆహార ధాన్యాలనుకొని వచ్చే నౌకలపై, హాజీకు యాత్రికులను తీసుకొనివెళ్ళే నౌకలపై కూడా పనిచేయబోమని ప్రస్తుతంనమ్మెచేస్తున్న బొంబాయి పోర్టుట్రస్టు పైలట్లు నేటి రాత్రి ప్రకటించారు.

'సాధు' వేషగాడికి ఎన్నికల ప్రచార సభలో శృంగభంగం

రాజకోట్, ఫిబ్రవరి 6

జునాగఢ్ జిల్లాలోని పల్లె ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం పరికొత్త పద్ధతిలో సాగుతున్నట్టు ఇక్కడికి వార్తలు వచ్చాయి. ఒక ప్రతిపక్షపార్టీ సభాన ఒక "సాధువు" వేషంధరించి వోట్ల బిచ్చం ప్రారంభించాడు.

ఈ "సాధువు" కాపా బాదీ గ్రామానికి వెళ్ళాడు. పల్లె ప్రజలందరినీ ఒకచోట చేర్చి రామనామ పంకీర్తనం ప్రారంభించాడు. కాషాయ వస్త్రాలు, త్రిశూలం ధరించిన "సాధువు" అతరువాత గోవధపై ఉపన్యాసం ప్రారంభించాడు. వెంటనే ఎన్నికల ప్రసక్తిలోపడి కాంగ్రెసును అధికారంనుండి తొలగించాలని భక్తులకు విజ్ఞప్తి చేశాడు.

అయితే ఆ ప్రజాసమూహంలో గ్రామవాయకుడు శ్రీ చవావచేల్ కూడా ఉండడంవల్ల ఇతనికి చిక్కు లెదురైనాయి. మళ్ళాన్ని రాజకీయాలతో ముడి పెట్టడంలో నమ్మకంలేని శ్రీ పటేల్ ఆ సాధువును కేవలం మత ప్రచారంవరకే పరిమితమై ఉండాలని కోరారు.

కాని ఈ సలహా ఆ "సాధువు"కు రుచించలేదు. దానితో ఆయన గొంతెత్తి తన ఎన్నికల ప్రచారం ఆరంభించాడు. శ్రీ పటేల్ మరొకసారి హెచ్చరించడంతో ఈ సాధువు ధైర్యం కొంత సడలిపోయింది. ఇదిచూసి జనం గోల ప్రారంభించడంతో అంతా రసాభాసైంది ఈ గొడవలో ఆ ప్రచారకుడు అంటించుకున్న గడ్డం కాస్తా ఊడిపోయింది.

అతని ఊరూ, పేరూ చెప్పమని గ్రామవాయకుడు గద్దించడంతో, తన అసలుపేరు పరమానంద్ అని, జునాగఢ్‌లో తనకు ఒక టీ కొట్టు ఉన్నదనీ ఈ పార్టీ ప్రచారకుడు బయట పెట్టాడు. ఈ వేషంతో ఇలా ప్రచారం చేయడంవల్ల తనకు బాగా డబ్బు గిట్టుబాటు అవుతున్నదని కూడా అతడు వెల్లడించారు.

అంతేకాదు, తనలాగే సాధువుల వేషాలు ధరించి ఆ పార్టీ పనుపున మరో అరడజను మంది కూడా ఎన్నికల ప్రచారం చేస్తున్నారనీ అతడు చెప్పాడు.

6నెలరోజులుగా సాగిన యు. పి. ఉద్యోగుల సమ్మె విరమణ

లక్నో, ఫిబ్రవరి 6 (పిటిఐ)

గత 62 రోజులుగా కొనసాగిన సమ్మెను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు నేడు విరమించారు. సమ్మె విరమణ 7 గురించి నేటి మధ్యాహ్నం ఉద్యోగుల బహిరంగసభలో సంయుక్త కార్యాచరణ మండలిప్రధానకార్యదర్శి శ్రీ పి. యన్. శుకుల్ ప్రకటించారు.

శ్రీ పి. యన్ శుకుల్, యు. పి. ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపాలనీతో పెక్కు సమావేశాలు జరిపిన అనంతరం సమ్మె విరమణపాధ్యపడినది.

కరువుభత్యం హెచ్చింపాలనే ఉద్యోగుల కోర్కెను పరిశీలించేందుకు ప్రభుత్వం నియమించిన కమిషన్ శాస్త్రీయ నివేదికను వీలైనంత త్వరగా సమర్పించేట్లు చేయాలని చర్చలలో అంగీకారం కుదిరింది.

రోజు కూలీపద్ధతిపై పనిచేసేవారికి, ప్రభుత్వ రోడ్డు రవాణాశాఖ సిబ్బందికి కూడా ఈ వేతనాల హెచ్చింపు వర్తించాలని అంగీకారం కుదిరింది.

ఉద్యోగులపై ఎట్టిచర్యలుగైకొనడం జరగబోదనీ, దౌర్జన్యచర్యలు జరిపినందుకు ప్రాసిక్యూట్ చేయడం జరిగిన సందర్భాలలో మినహా ఉద్యోగులపై కేసులన్నింటిని ఉపసంహరించుకోవడం జరగగలదనీ, ప్రభుత్వం, ఉద్యోగుల వాయకులకు హామీ ఇచ్చింది.

ఉద్యోగులు తిరిగి పనిలో చేరడానికి 7వ తేదీవరకు వ్యవధి ఇవ్వవలసిందిగా సిబ్బందిసంఘాల వాయకులు ముఖ్యమంత్రికి లేఖ వ్రాసారు.

సిబ్బంది సమ్మెవల్ల గుంటూరులో నీటికి, విద్యుచ్ఛక్తికి కొరత

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, ఫిబ్రవరి 6

గతవారం రోజులుగా గుంటూరు పౌరులు మంచినీటికి ఘాలాఇబ్బంది పడుచున్నారు. సంగం జాగర్లమూడివద్దగల రిజర్వాయరు పనివారలు, విద్యుచ్ఛక్తి సమ్మెలో పాలొనినకారణంగా యంత్రాలు మోలబడినవి. నీళ్ళ ఇబ్బందివల్ల బావులులేని ఇళ్ళకుటుంబాలవారు బానాలవారలు పడుచున్నారు. నీళ్ళఇబ్బందికితోడు రోడ్లమీద దీపాలు వెలుగుటలేదు. రాత్రి ఎంతో ప్రొద్దుపోయిన తర్వాతమాత్రం లైట్లు వెలుగుచున్నవి.

కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్‌తో ఎన్నికల కమిషనర్ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (యు.ఎన్.ఐ)

ఎన్నికల కమిషన్ ప్రధానాధికారి శ్రీ కె.వి.కె సుందరం నేడు ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్. సాదిక్‌ను కలుసుకొని అరగంటసేపు చర్చలు జరిపారు.

కాశ్మీర్ రాష్ట్ర ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని సవరించే విషయమై వారు చర్చించారని తెలుస్తున్నది.

నేటి సమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వానికి వారు జటిలవ్రాసిన లేఖలో ఉన్నదానికన్నా ఎక్కువగా చెప్పగలిగిందేమీలేదని శ్రీ సుందరం అన్నారు.

రాష్ట్ర ఎన్నికల చట్టాలను సవరిస్తూ ఆర్డినెన్స్ జారీచేయవలసిందని, ఆమీదట రాష్ట్ర శాసనసభ స్థానాలకు సంబంధించిన ఎన్నికల దరఖాస్తులన్నిటినీ విచారించేందుకై ఒకరిద్దరు మాజీ హైకోర్టు జడ్జిలను (దేశంలోని ఇతర ప్రాంతాలవారిని) కాని నియమించగలవని శ్రీ సుందరం ఆలేఖలో సూచించారు.

రాష్ట్రంలో వివిధ పార్టీల బలాబలాలు పరిశీలన-2

కరీంనగర్ జిల్లాలో కాంగ్రెసు ఇండిపెండెంట్ల తీవ్రపోటీ

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

కరీంనగర్:

ఎన్నికల సభలపట్ల కరీంనగర్ జిల్లా ప్రజల ఉత్సాహం కొట్టవచ్చినట్టుగా కనిపిస్తోంది. రాత్రి ఎంతప్రొద్దుపోయినా చలి అని కూడా లెక్కచేయకుండాజనం సభలలోనం కాచుకు కూర్చుంటున్నారు. పార్టీల వాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు ఆలస్యంగా వచ్చినా సభలు బాగానే జరుగుతున్నాయి. సభలు ముగిసిన తరువాత వాతావరణం నిశాంతంతో నిండుమోగి పోతూ ఉంది. అంతటితో సంతృప్తిపడిన పార్టీ ప్రచారకులు మరో గ్రామంలో సభ జరపడంకోసం మాతనోత్సాహంతో తరలిపోతున్నారు. కరీంనగర్ జిల్లాలో మొత్తంమీద అన్ని గ్రామాలలోనూ పరిస్థితులు ఇంచు మించుగా ఇలాగే ఉన్నాయి.

ప్రతిపక్షాల ప్రయత్నలోపం

ఈ ఎన్నికలలోకూడా కాంగ్రెసే విజయావకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీనికి ప్రధానమైన కారణం ఒకటుంది. ప్రతిపక్షపార్టీలుగాని అభ్యర్థులుగాని కాంగ్రెసుబలాన్ని దెబ్బతీయడానికి అంతగట్టిగా ప్రయత్నిస్తున్నట్టు కనిపించడం లేదు.

కాంగ్రెసుకే బలాధిక్యత

మొత్తంమీద ఈజిల్లాలో కాంగ్రెసుకే బలాధిక్యత కనిపిస్తున్నప్పటికీ, కొన్ని నియోజకవర్గాలలో మాత్రం ఇండిపెండెంట్ అభ్యర్థులు, కమ్యూనిస్టుఅభ్యర్థులతో కాంగ్రెసు తీవ్రమైనపోటీని ఎదుర్కొనక తప్పదు. అయితే జగిత్యాల అసెంబ్లీస్థానాని ప్రముఖ కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ కాసుగంటి లక్ష్మీనరసింహారావు పోటీలేకుండా ఎన్నికకావడంవల్ల, జిల్లా ప్రజలు మొత్తంమీద కాంగ్రెసుకే అనుకూలురు అన్నా వ్యాఖ్యానాలు బాగా వినిపిస్తున్నాయి.

62 ఫలితాలే పునరావృతం కాగల అవకాశం

1967 ఎన్నికలలో ఈ జిలానుండి కొందరు పిడిఎఫ్ అభ్యర్థులు గెలిచినప్పటికీ, 1962లోమాత్రం ఒక్కకమ్యూనిస్టు కూడా గెలువలేదు. ముగుసు ఇండిపెండెంట్లు, ఒక సోషలిస్టు గెలిచారు. కమ్యూనిస్టులు ఇతర ప్రతిపక్షాల ప్రయత్నాలు అంత తీవ్రంగా లేకపోవడంవల్ల, ఈ ఎన్నికలలోకూడా పరిస్థితి ఇంచుమించుగా 1962 ఎన్నికలనే పోలిఉండవచ్చునని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

ఇండిపెండెంట్ల ప్రమాదం

కాంగ్రెసుకు ప్రమాదమనేది ఏదైనా ఉంటే ఇండిపెండెంట్ల వల్లనే వీరిలో కొందరు ప్రముఖ శాసన సభ్యులు కొందరిని కాంగ్రెసులోని ఏదో ఒకవర్గం, మరి కొందరిని కమ్యూనిస్టులు. సోషలిస్టులు బలపరుస్తున్నారు.

మంథని

తీవ్రమైన పోటీ ఎదుర్కొనవలసి వచ్చేవారిలో శ్రీ పి. వి. నరసింహారావు (న్యాయశాఖ మంత్రి) ఒకరు. ఈయన మంథనినుండి పోటీచేస్తున్నారు. గత పదేళ్ళుగా ఆయన ఈ నియోజకవర్గం శాసనసభ్యుడుగా ఉంటున్నారు. ఈయనకు ఏకైక ప్రత్యర్థియైన శ్రీ కమలా మనోహర్‌రావును ఈ ప్రాంతంలో బాగా పలుకుబడిఉన్న వెలమలు బలపరుస్తుండడంవల్ల పోటీ గట్టిగానే ఉంటుందని భావిస్తున్నారు. అయితే వోట్లను చీల్చడానికి ఇక్కడ కులతత్వం అంతగా ఉపయోగపడక పోవచ్చుకూడా. మనోదేవపురం సమితి అధ్యక్షుడు శ్రీ మనోహర్‌రావు సమీపబంధువు అయిన శ్రీ శ్రీనివాసరావు శ్రీ పి. వి. నరసింహారావుకు బలపరుస్తున్నారు.

కరీంనగర్

కరీంనగరం స్థానానికి నలుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. శ్రీ కె. చొక్కారావు (కాంగ్రెసు). శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి శ్రీ ముకుందలాల్ మిశ్రా (ఇండిపెండెంట్లు) శ్రీ అహమద్ మొహినీన్ (జనసంఘం) అయితే పోటీ ప్రధానంగా పై ముగ్గురిలోనే జరుగుతుందని చెప్పవచ్చు.

శ్రీ చొక్కారావు 1962 ఎన్నికలలో ఈ నియోజకవర్గంలోనే సోషలిస్టు ప్రత్యర్థి చేతిలో ఓడిపోయారు శ్రీ మిశ్రా స్థానిక న్యాయవాది మునిసిపల్ కౌన్సిలర్ కూడా ఈయన మంచి పలుకుబడి గలవాడనీ, కాంగ్రెసు వ్యతిరేక వోట్లను బాగా సమీకరించుకోగలడనీ అనుకుంటున్నారు. మరొక ఇండిపెండెంట్ శ్రీ రెడ్డి కాంగ్రెసు వోట్లనే చీల్చే అవకాశంఉంది శ్రీ చొక్కారావు జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా బాగా పలుకుబడి సంపాదించుకొన్నప్పటికీ ఆయనతో వ్యక్తిగత విభేదాలు గలవారితోడ్పాడుతోనే గత ఎన్నికలలో సోషలిస్టు గెలవాడనీ, ఈ సారి పలితం ఎలా ఉండేదీ చెప్పడం కష్టమనీ అనుకుంటున్నారు.

పెద్దపల్లి

పెద్దపల్లి స్థానం కాంగ్రెసుకు ఒక పెద్దసమస్య. అక్కడ ఇద్దరు ప్రస్తుత శాసనసభ్యులమధ్య పోటీఉంది. అధికార

(మిగతా 8వ పేజీలో)

పార్లిమెంట్, శాసనసభ్యుల స్థానాల ఎన్నిక జూన్ 1కి వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (యు.ఎన్.ఐ)

జమ్మూ కాశ్మీర్‌లోని పార్లిమెంట్, శాసనసభా నియోజకవర్గాలలో పోలింగ్ వచ్చే జూన్ నెల 1వ తేదీకి వాయిదా వేసినట్టు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. లోగడ నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం పోలింగ్ ఈ నెల 21న జరగవలసి ఉన్నది.

రామ్‌గఢ్ రాజా ఇండిపెండెంట్ల ఎన్నికల్లో పోటీ

పాట్నా, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

బీహార్‌లో నూతనంగా ఏర్పడిన పార్టీ జనక్రాంతిదళం నాయకుడు రామ్‌గఢ్ రాజబహదూర్, కామాఖ్యా నారాయణ్ సింగ్ కుటుంబసభ్యులందరూ ఈసారి ఎన్నికలలో పోటీ చేస్తున్నారు.

ఈ రాజా స్వయంగా రాష్ట్రవిద్యాశాఖమంత్రితో రెండుస్థానాలనూ పోటీ చేస్తున్నారు. ఈయన భార్య శ్రీమతి లలితా రాజ్యలక్ష్మి బాలకాం. ధన్‌బాద్ లోక్‌సభ స్థానాలకూ, బాగోదార్ అసెంబ్లీస్థానానికీ పోటీ చేస్తున్నారు. ఈయన తల్లి రాజమాత శశాంకమంజరీదేవి బొకారోగాజాబాద్ లోక్‌సభ స్థానానికీ డుమ్రీ, జరిదియా అసెంబ్లీస్థానాలకు పోటీ చేస్తున్నారు.

ఈయన కొడుకు కుమార్ ఇంద్రజితేంద్ర వారాయణ్ సింగ్ రెండు అసెంబ్లీ స్థానాలకూ, ఈయన తమ్ముడు శ్రీ అనంత్ నారాయణ్ సింగ్ హజారీబాగ్ లోక్‌సభ స్థానానికీ, ఈయన మరదలు (అనంత్ భార్య) శ్రీమతి విజయరాజే చత్ర లోక్‌సభ స్థానానికీ పోటీ చేస్తున్నారు.

ఈ రాజా, ఈయనకుటుంబమూ ఒక ప్రాంతంనుండి మరొకప్రాంతానికి హెలికాప్టర్లలో వెళ్ళుతూ తమ ఎన్నికల ప్రచారం జరుపుకొంటున్నారు.

1962లో ఒక్కజితేంద్రనారాయణ్ తప్ప ఈ రాజ కుటుంబం సభ్యులందరూ అటు లోక్‌సభకో, అటు రాష్ట్ర శాసనసభకో ఎన్నికైనారు. జితేంద్ర నారాయణ్‌కు అప్పటికి ఇంకా ఎన్నికలలో పోటీచేయడానికి అవసరమైన వయసు రాలేదు.

ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య సామరస్యం ఆవశ్యకత

బ్రిటన్ పర్యటనకై వచ్చిన కోసిగిన్ విజ్ఞప్తి

లండన్, ఫిబ్రవరి 6 (రాయిటర్)

అంతర్జాతీయ పరిణామాలు అత్యంత ప్రమాదకరితమైనదశలో ఉన్నాయనీ, అందుచేత, సామరస్యసాధనఅత్యావశ్యకమనీ సోవియట్ ప్రధాని కోసిగిన్ నేడిక్కడ ప్రకటించారు.

బ్రిటన్‌లో వారంరోజులుపర్యటనకై నేడిక్కడికివచ్చిన కోసిగిన్ తనకు స్వాగతము చెబుతూ బ్రిటిష్ ప్రధాని అన్న మాటలకు సమాధానమిస్తూ, తక్షణ ప్రాధాన్యతల పెక్కు సమస్యల పరిష్కారంలో బ్రిటన్ నిర్మాణాత్మకపాత్ర వహించ గలదని ఆయన అన్నారు. ఆ సమస్య లేమిటో ఆయన పేర్కొనలేదు.

ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య సంబంధాలు, వియత్నామ్‌యుద్ధం నిరాయుధీకరణ, యూరఫ్ భద్రత, వాణిజ్యం కొసిగిన్ విల్సన్ చర్చలలో ప్రాధాన్యం వహిస్తాయి.

బ్రిటిష్ మంత్రివర్గ ప్రముఖ సభ్యులలో అధికసంఖ్యాకులు విమానాశ్రయానికి వచ్చారు.

కలకత్తాలో కమ్యూనిస్టు అభ్యర్థిపై దౌర్జన్యం

కలకత్తా, ఫిబ్రవరి 6 (పి. టి. ఐ)

డైమండ్ హార్బర్ నియోజకవర్గం నుండి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న అతివాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ జ్యోతిర్మయబాసు ఆయన వెంటనున్న మరి ఇద్దరు నిన్న రాత్రి గారియా చెక్‌పోస్టువద్ద దుండగుల దాడికి గురి అయి గాయపడ్డారు పోలీసు సకాలంలో ఆదుకొని కాపాడకపోతే కమ్యూనిస్టు అభ్యర్థికి ప్రాణాపాయం కలిగి ఉండేది.

టాన్‌జానియాలో బ్యాంకులు జాతీయం

అధ్యక్షుడు నేరేరే ప్రకటన

దారెస్సలామ్, ఫిబ్రవరి 6 (రాయిటర్)

టాన్‌జానియాలోని బ్యాంకులన్నింటినీ జాతీయం చేసినట్టు అధ్యక్షుడు నేరేరే నేటిరాత్రి ప్రకటించారు.

విదేశీ సహాయంలో వాడుకోని మొత్తం 1820 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (యు.ఎన్.ఐ)

విదేశాలు సహాయం చేయడానికి అంగీకరించిన మొత్తంలో మూడవ ప్రణాళికాంతం వరకు మన దేశం ఉపయోగించుకోలేకపోయినందున 1166 కోట్లు (రూపాయి విలువ తగ్గింపునకు పూర్వపు లెక్క ప్రకారం) రూపాయల మేరకు మిగిలిపోయినట్లు కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది.

ఇప్పటి లెక్క ప్రకారం అయితే అది 820 కోట్ల వరకు ఉంటుంది.

విద్యుచ్ఛక్తిబోర్డుసిబ్బందిసమ్మె ఫలితంగా మహారాష్ట్రం 8 జిల్లాలలో అంధకారం

బొంబాయి, ఫిబ్రవరి 6 (యు. ఎన్. ఐ)

మహారాష్ట్రలో కోయనా ప్రాజెక్టు నుండి కరద్ జిల్లా వరకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే 220 కిలోవాట్ల మెయిన్ లైన్‌కు నేటి సాయంకాలం 6గంటలకు అంతరాయం కలగడంవల్ల ఎనిమిది జిల్లాలు పూర్తిగా అంధకార బంధురమైపోయాయి. ఈ అంతరాయానికి సమ్మెచేస్తున్న సిబ్బందియే కారకులు కావచ్చునని నేటి రాత్రి మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

ఈ అంతరాయానికి విధ్వంసకచర్యలే కారణమని తాను అనుమానిస్తున్నట్టు బోర్డు అధ్యక్షుడు శ్రీ జి ఎన్. పండిత్ చెప్పారు.

నేటి రాత్రి 10 గంటల వరకూ ఈ విద్యుచ్ఛక్తి సరఫరాలైను బాగుపడలేదని ఆయన చెప్పారు. ఈ లైనును బాగుచేసి విద్యుచ్ఛక్తిని తిరిగి సరఫరా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

కరద్, సతారా, సాంగ్లీ, కొల్హాపూర్, షోలాపూర్, రత్నగిరి, ఉస్మానాబాద్ జిల్లాలకు పూనా జిల్లాలో కొంత భాగానికి విద్యుచ్ఛక్తి సరఫరా ఆగిపోయింది.

మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది సుమారు 29 వేల మంది నిన్న అర్థరాత్రి నుండి నిరవధికంగా సమ్మె ప్రారంభించారు. విద్యుదుత్పాదక కేంద్రాలలో అప్పుడప్పుడూ పనిచేసే సుమారు 12 వేల మంది కార్మికులు కూడా వీరిలో ఉన్నారు అధిక వేతనాల కోసం ఈ సమ్మె జరుగుతున్నది.

రాష్ట్రంలో మురికివాడల నిర్మూలనకు 34 లక్షల కేంద్ర సహాయం

నగర పథకాలకు 15 లక్షల కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

మురికి వాడల నిర్మూలన పథకం క్రింద 1966-67 సంవత్సర కాలానికి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రప్రభుత్వం కేటాయించిన మొత్తాన్ని 6 లక్షల నుండి 34 లక్షల రూపాయలకు పెంచినట్లు గృహనిర్మాణాలు, పట్టణాల అభివృద్ధిశాఖ ప్రకటించింది.

ప్రణాళికా సంఘం, ఆర్థిక శాఖలతో సంప్రదించిన మీదట ఈ కేటాయింపు సవరించడం జరిగింది

ఈ 34 లక్షల రూపాయలలో 12 లక్షలు లోగడ చేపట్టిన కార్యక్రమాలకు 7 లక్షలు విజయవాడ పట్టణాభివృద్ధికి, 15 లక్షల రూపాయలు హైదరాబాద్ నగరంలో మురికివేటల నిర్మూలన పథకాలకు వినియోగించటం జరుగుతుంది.

ఈ మొత్తంలో 17 లక్షల 50 వేల రూపాయలు రుణంగాను, మిగిలినది గ్రాంటుగాను కేంద్రమంజూరు చేసింది.

ఈ పథకం క్రింద రాష్ట్రంలోరంచవలసిన ఖర్చు వాటాను 2 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది

4వ ప్రణాళికలో రాష్ట్రానికు 7071 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

నాలుగవ ప్రణాళికలో రాష్ట్రాలకు కేటాయించే మొత్తం 7071 కోట్ల 70 లక్షల రూపాయలని ప్రణాళికాసంఘం నేడు ప్రకటించింది.

మూడవ ప్రణాళికలో రాష్ట్రానికు కేటాయించిన మొత్తం 4147 కోట్ల 70 లక్షలు మాత్రమేనన్నది పేర్కొనవలసి ఉన్నది.

పశ్చిమబెంగాల్ మినహా అన్ని రాష్ట్రాల ప్రణాళికలకు ఆమోదముద్ర కల్పించడం జరిగింది

పశ్చిమ బెంగాల్ రాష్ట్రప్రణాళిక పెట్టుబడి 588 కోట్ల రూపాయలుగా శాస్త్రీయ నిర్ణయం గైకొనడం జరిగింది. అందులో 266 కోట్ల రూపాయలు కేంద్రసహాయంగా లభిస్తుంది.

నాలుగవప్రణాళికలో కేంద్రపాలిత ప్రాంతాల పెట్టుబడి 398 కోట్ల 48 లక్షల రూపాయలు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిమిత్తం మరోకోటి రుణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తమైరాష్ట్ర ప్రభుత్వానికి మరో కోటి రూపాయలు కేంద్ర ప్రభుత్వం రుణంగా మంజూరుచేసింది.

మీతో ఈప్రాజెక్టునిమిత్తం1955-56 నుండి ఇప్పటివరకు లభించిన రుణం 124 కోట్ల 16 లక్షలకు చేరింది.

పంచాంగం

మంగళవారం, ఫిబ్రవరి 7

శ్వ స్రీశ్రీ చాంద్రమాన పరాభవ నామసంవత్సర పుష్య కృష్ణత్రయోదశి మధ్యాహ్నం గం 2-11 నిలవరకు తరువాత చతుర్దశి పూర్వాషాఢ ఉదయం గం 6-59 నిలవరకు తర్వాత ఉత్తరాషాఢ. వర్జ్యం మధ్యాహ్నం గం 3-24 నిల నుండి గం 5-05 నిలవరకు

ఉదయ మధ్యాహ్న సమయములు వ్యాపార సంబంధ విషయములకూ క్రీడారంగ సంబంధ విషయములకూ గృహప్రవేశయందు మార్పులకూ. స్పెక్యులేషన్ కూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ బంధుమిత్రులనుండి సహాయం పేక్షకు శుభము.

సాయంకాలము ఏ కొత్త ప్రయత్నములకునూ శుభము కాదు. స్పెక్యులేషన్ ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు బహిరంగసభలూ. వ్యాపారపు ఒప్పందములు, గృహములు భూములు కొనుగోలు చేయుట శుభఫలితముల నీయజాలవు

వ్యాపారరంగం;—వెండిబంగారములు నూనెలు. నూనెగింజలూ, స్టాకులు షేర్లు యథాతథముగా నుండును, ప్రత్తి, జనపనార ధర తగ్గును.

తానెంత యధికుండైనన్
గానీ మనుజేశ్వరుండు కార్యా కార్యా
జ్ఞానము నిజప్రధానుల
తో నాలోచించి యుక్తితో నెరుగదగున

—కనుపర్తి అబ్బయామాత్యుడు

ఆంధ్రభూమి

మంగళవారం, 7 ఫిబ్రవరి, 67

స్థాయీ భావానికి వెనుకకారణాలు

"చెప్పు తొడగినవానికి క్షితితలమ్ము-తోలు కప్పిన చందాన తోచుచుండు."—అని వ్రాసిన కవి లోకోత్తరమైనసత్యాన్ని—అందరి అనుభూతిలోనూ అనుక్షణం రుజువవుతున్న సత్యాన్ని ప్రస్ఫుటంగా బలంగా అభివర్ణించాడు. నిత్య జీవితంలో ఎవరి గొడవ వారిది. ఒక వర్గానికి అత్యంత ప్రముఖంగా గోచరించే సమస్య. తమ భవిష్యత్తు యావత్తూ కేవలం దానిపై ఆధారపడే సమస్య. యింకొక వర్గాన్ని సుతరామూ కదిలించదు. తెలుసుకుందామనే ఆసక్తిని కూడా కలిగించదు. ఎవరి ప్రపంచం వారిది. ఆధునిక యంత్రయుగ పారిశ్రామికాధార భూతమైన సంఘంలో యీ పరిణామం అనివార్యమైనది. సంఘమనేది ఎక్కడికక్కడ చీలిపోయి, పడుగు పేకలు సడలి వర్గానికీ వర్గానికీ మధ్య మానసికంగానేకాక, వృత్తిపరంగానేకాక ఆర్థిక ప్రేరణల కారణాన సైతం గోడలు ఏర్పడినప్పుడు మొత్తం సంఘశ్రేయస్సు గురించిగాని, జాతీయ శ్రేయస్సు గురించిగాని ఆలోచించి, కలతచెందే మనుష్యుల సంఖ్య తగ్గుతూ వస్తుంది.

ఇరవయో శతాబ్దపు దుష్పరిణామాలలో యిది మొట్ట మొదటిది. అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలు యీ సమస్యను ఏవిధంగా ఎదుర్కొని సాంఘిక విలువలను సంరక్షిస్తున్నాయి?—వివరించడానికి యత్నిస్తే పెద్ద గ్రంథం అవుతుంది. క్రమానుగతమైన మార్పు మెట్టుమెట్లుగా వచ్చినందువల్ల వాళ్ల పరిస్థితుల సామ్యం మనకు ఉపకరించదు. వాళ్లకు బాధలూ, సమస్యలూ, లేవని కాదు. జీవన్మనుష్యకోటి నివసించే ప్రతిచోటా అనవతరం సమస్యలుంటాయి. ఐతే. క్రమానుగతంగా సమాజం పరివర్తన చెందినందువల్ల, సమస్యలను ముఖాముఖి ఎదుర్కొని నిలదొక్కుకోగల్గే శక్తి కూడా అక్కడి సాంఘిక జీవనంలో అంతర్లీనంగా ఉంటుంది.

మన దేశంలోని వ్యవహారం భిన్నమైనది; చిత్రమైనది కూడా.

నేడు నడుస్తున్న ఎన్నికల ప్రచార కోలాహలం గడచిన మూడు ఎన్నికల తతంగ స్వరూపంకంటె పూర్తిగా భిన్నంగా తయారై కొత్త ఆకృతిని ధరించింది. రాజకీయపార్టీలూ, అభ్యర్థులూ, వాళ్ల హంగుదారులూ అహోరాత్రాలు సతమతమై మరొకధ్యాస లేకండా హైరానపడుతున్నారు. ఎన్నికల నుండి ఆవిర్భవించబోయే ఫలితంపైన దేశభవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అంటున్నారు. అది చాలా వరకూ సత్యం; కాదనడానికి వీలులేదు.

ఐనప్పటికీ—తక్కినవర్గాలలో రావలసిన చలనం,చైతన్యం రావడం లేదెందువల్ల? గడచిన మూడు ఎన్నికల సమయంలోనూ అటువంటి చలనం. చైతన్యం, అందరినీ కదిపి కుదిపి ఉతికి ఝాడించింది. నేడు అనేక వర్గాలు ఏలనోగాని ఒక రకమైన నిర్లిప్తతను ప్రదర్శిస్తున్నాయి. ఎన్నికలలో తలదూర్చినవారు తప్ప తక్కిన వర్గాలలో ఎక్కువభాగం వేడుకను తిలకిస్తున్నాయి. తప్పనిసరియైనవారు యథాశక్తి విరాళాలిచ్చి; అనంతరం తమపని తాము చూసుకుంటున్నారు. అలిసిపోయారా? విశ్వాసాన్ని కోల్పోయారా? ఏం జరిగింది? జరగబోయే ఎన్నిక ఫలితాలకూ, దేశభవిష్యత్తుకూ లంకె ఉందని తెలుసు. ఐనా ఆసక్తి చూపరెందువల్ల?

అలాగంటే రాజకీయ పార్టీలు అంగీకరించకపోవచ్చు; అంచనా తప్పని సవాల్ చేయవచ్చు. కాని. నిజమేమిటో లోలోపల వారికీ తెలుసు. అందుకే ప్రచార పద్ధతులను మార్చివేశారు. ఎందువల్ల మార్చినట్లు? కీలకం అక్కడే ఉంది. ప్రతిష్ఠ అడ్డం వస్తుంది గనుక పైకి అంగీకరించరు. దృశ్యాన్ని మారిపోయిన వాతావరణాన్ని కాదనగలరా?

సాంఘిక జీవనం సజావుగా—అనగా ఎప్పటివలెనే—సాగిపోతున్నది. ఆయా వర్గాలకు దేశభవిష్యత్తు గురించిన చింతన లేదా? తప్పకండా ఉన్నది. కాని, ఒక సంవత్సరం నుండీ నడుస్తున్న ఆకారరహిత సంఘటనలు. పాలకవర్గం వారి సంకీర్ణ కంఠస్వరాలు, ప్రతిపక్షాల వారి హాల్లీసక బాహుళ్యం—అన్ని వర్గాలనూ అయోమయావస్థలో పడవేశాయి. ఎటు పోతున్నామో ఎవరికీ తెలియదు. పైగా ఆర్థికమైనా దిగజారుడు దినదినమూ ఎక్కువయేసరికి రాజకీయ నినాదాలకు అర్థమనేది హరించిపోయింది. భవిష్యత్తు ఎలా గుంటేనేమి, సర్వానికీ సిద్ధం అనే మనస్తత్వం వచ్చేసింది. అందువల్ల వర్తమానంలో యథాశక్తి సుఖాన్ని పిండుకోవడానికే అందరూ ప్రయత్నిస్తున్నారు.

ఇది మంచి పరిణామం కాదని అందరికీ తెలుసు. ఐతే మార్గాంతర మేమిటి? అగ్రనాయకులే అయోమయంలో పడ్డాక ఉత్తేజం ఎవరికి వస్తుంది?

ఎందువల్ల యిలా జరిగింది?- స్వాతంత్ర్యం లభించిన ఉత్తర క్షణంనుండీ కాంగ్రెస్ పాలకవర్గం ఒక వ్యామోహంలో పడింది. వ్యవస్థాపరమైన మార్పులను క్షణాలమీద సాధించడానికి యత్నించింది. ప్రతి వ్యవస్థనూ కదిపి కుదిపి రూపం మార్చడానికి రకరకాల ప్రయోగాలు చేసింది. సాంఘికంగా మూలవేళ్ళలో ఉన్న ప్రేరణలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నమైనా చేయలేదు. నెహ్రూవంటి అగ్రనాయకులు మహోన్నతులని ప్రపంచం యావత్తు అంగీకరిస్తుంది. నవసమాజాన్ని నిర్మించాలని అహోరాత్రాలు ఆయన కృషి చేశారు. ఐతే-ఉపకరణల సంగతేమిటి? బ్రిటిష్ వారు అందించి వెళ్ళిన పరిపాలన చట్రంతో, లక్ష్య శుద్ధిలేని స్వార్థపూరితులైన మూడవరకం నాయకులతో నవసమాజాన్ని నిర్మించాలని ప్రయత్నించారు. కుల, మత, సంకుచిత వాదులతో ఎక్కడికక్కడ రాజీపడుతూ సిద్ధాంతాలను సడలిస్తూ, నవసమాజాన్ని నిర్మించడం ఎలాగ?

అదీకాక, అకస్మాత్తుగా వ్యవస్థాపరమైన మార్పులను సాధించాలంటే మార్గమేమిటి? క్రితంరోజు వరకూ లేనిది ఆ మరునాడు తెల్లవారేసరికి ప్రయోజన వోటింగు హక్కు వచ్చేసింది; స్త్రీలకు వోటింగు హక్కు వచ్చేసింది. అలాంటి వెన్నో వచ్చాయి.

సునాయాసంగా అవ్యాజంగా లభించిన హక్కును సద్వినియోగం చేసుకోవడమెలాగో తెలుసుకోవడానికి వ్యవధి లేకముందే స్థానిక పెత్తందారులు వాళ్ళను తమ గుప్పెటలోకి తీసుకున్నారు. వాటినుండి మన ప్రజాస్వామ్య రథం పెడ మార్గం పట్టింది.

ఎప్పటికప్పుడు అదే సంవిధానం ఎదురయేసరికి ప్రజానీకానికి నిర్లిప్తత ఏర్పడుతుంది. పండిత నెహ్రూ అనంతరం రాజకీయ సుస్థిరత చెదిరిపోయిందనీ నేడు బహు నాయకత్వం వల్ల అయోమయం ఏర్పడిందనీ కృష్ణమీనన్ వలె వ్యాఖ్యానించడం పాక్షిక సత్యమే అవుతుంది. అయోమయమనేది హఠాత్తుగా ఒక్క సంవత్సరంలో ఆవిర్భవించదు. రెండు సంవత్సరాలలో అంతకన్న రాదు. ప్రారంభంనుండీ విస్పష్టమైన లక్ష్యశుద్ధీ. నవసమాజానికి సుస్థిరమైన ప్రాతిపదికకు ఏర్పాట్లూ ఏర్పరిస్తే, ఒకటి రెండు సంవత్సరాలలో ప్రాతిపదిక చలించదు. లక్ష్యసాధనకూ ఉపకరణలకూ మొదటినుండీ సమన్వయం లేకపోవడంవల్ల క్రమక్రమంగా సమస్యలు ఎక్కువై నేటి అయోమయ ఘట్టానికి చేరుకున్నాము.

పరిస్థితివల్లనే బహునాయకత్వం ఏర్పడుతుందిగాని, ఎంత బహునాయకత్వం ఉన్నా. యింత త్వరితంగా అయోమయం రానేరదు. తరతమ భేదాలతో పాలకవర్గ ప్రవర్తన పదిహేను సంవత్సరాల నుండీ ఒక్కవిధంగానే ఉంది. ప్రారంభంలోనే ప్రాక్షాళన జరిగి ఉంటే, వ్యక్తులకన్న వివలులు, ముఖ్యమనే సంప్రదాయం ఏర్పరచియుంటే, నేటి పరిస్థితి యింకొక విధంగా ఉండేది.

ఆ సంగతి అప్రయత్నంగా ప్రజానీకానికి తెలుసు. అందువల్లనే క్రమక్రమంగా ఎవరి స్వప్రయోజనాన్ని వారు చూసుకుంటున్నారు. వాళ్లను ఆ స్థితికి తెచ్చిన దెవరు?

రాజకీయ పర్యావలోకనం

ప్రపంచ వ్యవహారాల్లో ఇండియా ప్రభావం

'ఇన్‌ఫో' ప్రత్యేక విలేకరి

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ క్రొత్త ప్రధాని ఎవరవుతారా అనే ప్రశ్న పై దేశమంతా చర్చజరుగుతున్నది ఇందిరా గాంధీ, మొరార్జీ దేశాయ్ ఉభయులూ కూడా తాము ప్రధానిపదవిపోటీకిచేయదలిచామని ప్రకటించారు. ఎస్. కె. పాటిల్ తాను ప్రధాని కాదలచానని చెప్పలేదు కాని కాదగినయోగ్యతనకు లేకపోలేదని చెప్పారు.

ఏమైనా. మొరార్జీ దేశాయ్ చెప్పినట్లు ఇంకా ఎన్నికలు సమాప్తం కాకుండా, కొత్త పార్లమెంటరీపార్టీ సభ్యులు ఎవరకం వారయింది. రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు ఎవరయేదీ నిర్ణయం కాకుండా ప్రధాని ఎవరూ అని ఇప్పుడే జోస్యం చెప్పబూనడంలో విజ్ఞతలేదు. ఐతే శ్రీ దేశాయ్, శ్రీమతి ఇందిరా గాంధీ. ఇద్దరు కూడా కేంద్రంలో స్థిరమైనట్టి, బలసంపన్న మైనట్టి, ప్రభుత్వం ఉండాలంటున్నారు. ఎందుచేతనో కాని ప్రస్తుతం దేశంలో నలుమూలలా జరుగుతున్న అల్లర్లు అరాచకం ఆర్థిక రంగంలో దాదాపు సంక్షోభస్థితి పరిశీలించినప్పుడు ప్రస్తుతం నిజంగా శక్తి సంపన్నమైన ప్రభుత్వమూ పాలన కేంద్రంలో ఉన్నట్టు కనిపించదు. కాని రూపాయి విలువ తగ్గింపులాంటి నిర్ణయాలను తిమోరోగలిగిన ప్రభుత్వం ధైర్య విహీనమైనదనడానికి కూడా వీలేదు. పాకిస్తాన్‌తో జరిగినయుద్ధంలో సైనికంగా దేశం విజయం పొందినప్పటికి దాని కారణంగా ఆర్థిక రంగంలో ఇప్పటికీ కోలుకోజాలని దెబ్బతిన్నది ధరలు ఒకవైపు హెచ్చిపోతూ ప్రజల్లో అశాంతి అసంతృప్తికి కారణభూతమవుతున్నాయి ఉత్తర హిందూస్థానంలో ప్రస్తుతం దాదాపు ప్రతినిత్యం జరుగుతున్న అల్లర్లకు ప్రజలు ఆర్థికంగా పడుతున్న బాధలే కారణమని సోషలిస్టు వాయకుడు డాక్టర్ లోహియా చెబుతున్నారు. కొత్తపరిశ్రమలస్థాపన జరగకపోగా, ప్రస్తుతమున్న పరిశ్రమలన్నింటిలోనూ ఉత్పత్తిమందగించింది. మన ప్రణాళికరచయితల ప్రావీణ్యాన్ని శంకించవలసిన స్థితి ఇదంతే అతిశయోక్తికాదు అంతర్జాతీయ రంగంలో పంభవిస్తూన్న నూతన పరిణామాల రూపురేఖలను దిద్దడంతో మనపాత్ర శూన్యమనే చెప్పవచ్చును

మన పొరుగు దేశమైన చైనాలో పెద్ద పెట్టున కల్లోలం చెలరేగింది. చిత్రీ మేమిటంటే అమెరికాలో చైనాతో యుద్ధాన్ని కాంక్షించేవారు. సభ్యతను కోరేవారు ఉభయులు కూడా. యీ కల్లోలంలో మావో వర్గమే విజయం పొందాలని వాంఛిస్తున్నారు. లేకపోతే లిపావ్ చీ పక్షంగనక నెగ్గినట్లయితే చైనా. రష్యాలు ఏకమై ప్రపంచ వ్యవహారాల్లో అమెరికాకు హానికలిగించవచ్చుననే భావం వాషింగ్టన్ నాయకులలో ఉంది. ప్రస్తుతం చైనా, రష్యాల మధ్య వైరుధ్యం ఉండడంవల్ల, ఉత్తర వియత్నామ్‌కు సోవియట్ యూనియన్ భూమార్గాన ఆయుధాల సరఫరా చేయలేక పోతున్నది. కాని పెకింగ్-మాస్కో మధ్య సఖ్యత సహకారం తిరిగి నెలకొల్పబడినట్లయితే. వియత్నామ్‌లో ఇంకా భీకర స్థితిని అమెరికా ఎదుర్కొనవలసి వస్తుంది.

దక్షిణ ఆసియాలో చైనా పావులుకుదిపి ఆనుమడించకుండానూ చైనా మూలంగా ప్రపంచ శాంతికి భంగంకలుగకుండానూ ఉండాలంటే ఇండియా. ఇండోనీషియా లాంటి దేశాలు సైనికంగాను, ఆర్థికంగాను శక్తివంతమయ్యేవరకు. యీ ప్రాంతంలో తన సైనికస్థావరాలను వెలకొల్పి పరిరక్షించుకుంటూ ఉండడమొక్కటే మార్గమని అమెరికా అధినేతలు విశ్వసిస్తున్నారు.

చైనా విస్ఫోటనను నిరోధించడం ప్రధానమని మాస్కో నాయకులు భావిస్తున్నారు. ఇండియా. ఇండోనీషియా, జపాన్ లమధ్య సఖ్యత పెంపొందించి, యీదేశాలన్నింటికి కావలసిన భద్రత సంరక్షణలకు తానే హామీనిస్వాలని కూడా మాస్కోతలంపు. లేకపోతే అమెరికా ఎదురులేని రాజ్యంగా బలపడిపోతుంది.

ఈ పరిణామాల గమనాన్ని కాని. లక్ష్యాలనుకాని నిర్ణయించడంలో భారతదేశప్రభావం పైనచెప్పినట్లు శూన్యం ఆర్థికంగాను, సైనికంగాను తగుశక్తి సంపన్నత పొందినప్పుడే ప్రపంచ వ్యవహారాల్లో గమనార్హమైన పాత్రను ఇండియా నిర్వర్తించగలదు.

* * *

లాల్ బహాదుర్ శాస్త్రి వర్ధంతి సందర్భాన్ని తాష్కెంటు ఒప్పందాన్ని పాకిస్తాన్ ఎలాఉల్లంఘిస్తున్నదో ప్రపంచానికి చాటిచెప్పడానికి ఇండియా ఉపయోగించుకున్నది ఈ ఒప్పందంపట్ల ఇండియా కున్నంతటి శ్రద్ధాసక్తులు పాకిస్తాన్‌కు లేవనేది యీ పాటికి మాస్కోకు వాషింగ్టన్‌కు అర్థమై ఉండాలి.

ఐనా. పాకిస్తాన్‌పట్ల అమెరికాలో బ్రిటన్‌లో సానుభూతి ఇంకా హెచ్చుతున్నదే కాని, తగ్గడంలేదు. ఇందుమూలంగా, మనకు కొత్త చిక్కులు కలుగుతాయి. ఇండియాకు

(మిగతా 8వ కాలంలో)

'కాంగ్రెస్ గెలిస్తే స్వాతంత్ర్యానికిముప్పు'

ప్రకాశ్ వీర్ శాస్త్రి అభిప్రాయం

హైదరాబాద్. ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

మరో ఐదు సంవత్సరాలపాటు దేశాన్ని కాంగ్రెసే పరిపాలిస్తే "మన స్వాతంత్ర్యానికి ముప్పుదాపురిస్తుం"దని లోక్ సభ సభ్యుడు శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి నిన్న ఇక్కడ అన్నారు.

జనసంఘం ఏర్పాటుచేసిన ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ. నెహ్రూ ఆస్తమించిన తరువాత జాతీయస్థాయి నాయకులు కాంగ్రెసులో కరవై నారని ఆయన అన్నారు. నేటి కాంగ్రెస నాయకులంతా ఏదో ఒక రాష్ట్రానికి చెందినవారు మాత్రమేసనీ. వారిదృష్టి ఎంతకూ ప్రాంతీయ సమస్యలమీదా. వర్గ రాజకీయాలమీదనే ఉంటుందనీ అన్నారు.

దేశ ఆర్థిక పరిస్థితి అతి శీఘ్రంగా దిగజారిపోతున్నది. విదేశాలనుండి తెచ్చుకొన్న రుణాలపై వడ్డీలు చెల్లించడానికి కూడా కొత్తగా రుణాలు తెచ్చుకోవలసి వస్తున్నదని రిజర్వు బ్యాంకు గవర్నరే చెప్పారు. భారతదేశాని. రుణాలివ్వవద్దని ఇతర దేశాలను ప్రపంచ బ్యాంకు హెచ్చరించింది అని కూడా శ్రీ శాస్త్రి అన్నారు.

భారత ప్రభుత్వ విదేశాంగ విధానం కూడా నిష్ఫలమైందనీ. ఏకైక మిత్ర దేశంగా చెప్పుకొంటున్న సోవియట్ యూనియన్ కూడా కాశ్మీర్ సమస్యపై తన పూర్వపు విధానాన్ని మార్చుకొన్నదనీ ఆయన అన్నారు.

ఆంధ్ర సంక్షేమ పతాక దినము

రేపు (బుధవారంనాడు) అఖిలభారత జాతీయ అంధ సంక్షేమ సంఘం. అంధ సంక్షేమ పతాక దినాన్ని. ఆసేతు హిమాచల పర్యంతం జరుపుతున్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకూడా ఆనాడు పతాకదినాన్ని రాష్ట్రశాఖ నిర్వహిస్తున్నది.

దేశంలో వికలాంగుల సమస్య, ముఖ్యంగా అంధుల విషయం, ఒకక్లిష్ట సమస్య, క్లిష్టతయారయింది. ఉదాహరణకు 1961లో తయారు చేసిన జనాభా లెక్కలనుతిమకోండి వాటిప్రకారంభారత దేశపు జనాభా సుమారు 44 కోట్లు వుంది. అందులో అంధులసంఖ్య 44 లక్షలు. అనగా దేశప్రజలలో నూటికి ఒక్కటిచొప్పున అంధులున్నారన్న మాట అంధుల సంఖ్య ఎంతవిస్తృతమైందో. దీన్ని బట్టే గ్రహించవచ్చు.

కొంతకాలం క్రితం వరకు అంధుల యెడ జాలితలచి. కరుణచూపడం వరకే కరుణార్ద్రహృదయులకర్తవ్యం పరిమితమైంది అయితే దేశంలోనికాసంపెరిగిన కొద్దీ ఆత్మవిశ్వాసం హెచ్చినకొద్దీ, ప్రయోజనకరమైన జీవిత నిర్మాణం యెడల ఆసక్తివృద్ధిచెందినకొద్దీ, ప్రజలలోని అన్నితెగలవారిని, నిర్మాణాత్మకమైన మార్గాల వినియోగించుకోవాలనే పట్టుదల కూడా విజృంభించింది. దేశంలోని పేదరికం. దేశంలోనిరక్షనిరాక్షరతనునివారించిప్రజలలో ఆనందానుభూతిని సృష్టించాలనే పట్టుదల పెరిగింది. అయినప్పుడు. ఆ పట్టుదల వికలాంగులయెడ కూడా విస్తరించడం సహజం, కనుక సంఘసేవకుల దృష్టి ప్రభుత్వదృష్టికూడా వికలాంగుల సంక్షేమంయెడల తరలింది.

ఈ నాటివరకు వికలాంగులు ముఖ్యంగా అంధులు తమ కుటుంబాల మీదనే, బంధువులమీదనే, సంఘంమీదనే పెద్ద భారంగా ఉంటూ వచ్చారు. వారు ఇతరులదయా దాక్షిణ్యాలమీద బ్రతకవలసి వచ్చింది. ఎవరికి వారికే జీవన భృతికష్ట సాధ్యమైయున్న కాలంలో, నిష్ప్రయోజకుడైన మరొక వ్యక్తిని, అంధుని పోషించవలసి రావడం, ఎవరికైనా. ఎంత బంధువులైనా కష్టమే. అందువల్ల అంధులు చాలామంది బిచ్చగాళ్ళుగా మారవలసివస్తున్నది. అందరి చేత అనవసరమైన మనుష్యులుగా నిరసింపబడి భారంగా భావించబడి. అంధుల జీవితాలు కరుణామయాలవుతున్నవి. దుఃఖ భాజనమవుతున్నవి. అన్నిటినీ మించి వారిలోని మానవశక్తి, ప్రతిభా వ్యుత్పత్తులు వృథా అవుతున్నవి.

అందుచేతవికాసపథానపయనించనిర్ణయించిన భారత ప్రజలకు ఈ పరిస్థితి. సహించరానిది. వికాసపథంలో కెవరికీ అది సహింపరాని విషయమే. అమెరికాలో చూడండి! రష్యాలో చూడండి! బ్రిటనులో చూడండి! జపానులో చూడండి! అక్కడ అంధుల జీవితాలు ఎంత మెరుగవుతున్నవో! ఎంత ప్రయోజనకరమవుతున్నవో చూస్తున్నప్పుడు అలాగే మనం కూడా ఎందుకు చేసుకోలేము? చేసుకోగలం. ఆసక్తి ఉండాలేగాని, కార్యదీక్ష కలగాలేగాని. మనం కూడా ఎందుకు మనమధ్యలోని అంధుల విషాద జీవితాలను బాగుపరచగలగం. అంధులను ప్రయోజకులైన పౌరులుగా తీర్చిదిద్దగలం. తద్వారా అంధుల జీవితాలకు అనందమయం. భారతసాంఘిక వ్యవస్థపైనున్న ఒక భారాన్ని తొలగించి, సాంఘిక జీవిత శాలభ్యాన్ని పారించగలం

ఆ ఆశయంతో ఆరంభమయింది జాతీయ అంధ సంక్షేమ సంఘం దాని శాఖలు దేశంలోని నాలుగు చెరుగులకు వ్యాపించాయి. దేశంలో పేరు గడించిన ప్రముఖ సంఘ సేవకులు కార్యకర్తలు దాని ప్రధాన పోషకులు దాని శాఖ ఆంధ్రప్రదేశ్ లోకూడాఉంది గవర్నరుగారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు శ్రీ నవాబ్ మెహిదీనవాజ్ జంగ్ గారు దానికి పోషకులు ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షులు. సంఘ సేవా తత్పరులైన అనేక మంది దాని కార్యకర్తలుగా ఉన్నారు

ఆంధ సంక్షేమ కార్య క్రమాలు బహుముఖమైనవి. అంధత్వ నివారణోపాయం మొదటిది. అంధత్వానివైద్యం చేయించే విషయంలో కూడా చాలా శ్రద్ధ చూపుతున్నది. ఈ సంఘం. అంధత్వం తప్పని సరైనప్పుడు బిట్టి అందులకు విద్యగరపడం శిక్షణ నివ్వడం దాని రెండవ పని అందులకు విద్య నేర్పేపద్ధతిని. బ్రైలీ పద్ధతి అటారు. వాటికి బ్రైలీ పద్ధతిలో సామాన్య విద్యను గరపడమే కాక, వారి జీవన సౌలభ్యంకొరకు వృత్తి విద్యలు. చేతి పనులు. స్వల్పమైన ఇంజనీరింగు పనులు నేర్పించడం, తన ప్రధాన కార్యక్రమాలుగా స్వీకరించింది. అట్టి శిక్షణ కేంద్రాలు దేశం నాలుగు మూలలా ఉన్నాయి. తరువాత కార్యక్రమం, ఈ విధంగా శిక్షితులై నవారికి జీవనభృతిని కల్పించడం శిక్షితులైన అంధులకు ఉద్యోగాలు, వృత్తులు కల్పించడం, ఈ కార్యక్రమంలో ముఖ్యాంశం.

ఈ కార్యక్రమాలను ఆంధ్ర ప్రదేశ్ శాఖ కూడా నిర్వర్తిస్తున్నది ఆ కార్యక్రమావరణలో ఆంధ్రప్రదేశ్ శాఖ రెండు సంస్థలను నిర్మించ మూచింది మొదటిది వ్యవసాయ. గ్రామీణ వృత్తులలో అంధులకు శిక్షణగరిపే శిక్షణా కేంద్రం మన రాష్ట్రం ప్రధానంగా వ్యావసాయిక ప్రదేశం గ్రామీణ జీవితంలో నుండి వచ్చిన అంధులకు అక్కడిపనులలోనే శిక్షణనిచ్చి వారి జీవితాలను సార్థకమయ్యేటట్టు చేయ్యడం ఈసంస్థ ఉద్దేశ్యం చూపుఉన్నవారి స్వల్పసహాయంతో అనేకమంది అంధుల వ్యవసాయపుపనులు ఫలవృక్షాలపెంపకం పశుపక్ష్యాదుల పోషణవేర్పుగానేచేయ్యగలరు. అందుకుశిక్షణ మాత్రంకావాలి. అట్టిశిక్షణ కేంద్రాన్ని, గుజరాత్ రాష్ట్రంలో "ఫాన్సా" అనేచోట అంధ సంక్షేమసంఘం నిర్వహిస్తున్నది. అట్టిదే ఒక హైదరాబాద్ సమీపంలో నెలకొల్పినే ఎంతగానో ఉపకరించగలదు. అందుకు సుశిక్షితులైన ఉద్యోగులు, ఆంధ్రశాఖకు అందుబాటులో ఉన్నారు. దీనికి లక్షరూపాయలు వ్యయమవుతుంది.

అలాగే చేతిపనులు, స్వల్పమైన ఇంజనీరింగ్ పనులు అంధులకు నేర్పే పారిశ్రామిక శిక్షణ కేంద్రం ఒకదానిని హైదరాబాదులో స్థాపించడానికి ఆంధ్రశాఖ నిర్ణయించింది. దానికియాభై వేలరూపాయలు ఖర్చుకాగలదు.

ఈనెల 8నజరిగేపతాకదినం ఇందుకు అవుపరమయే ధనాన్ని దయామయులైన ప్రజలనుండిసమకూర్చుకొనడానికే గాక ఈ ఆశయాలను ప్రజలముందుంచడానికికూడా ఆశించబడ్డది.

ఈ ఆశయాలను ఆదరించి దయార్ద్రహృదయులైన ఆంధ్రప్రజానీకం, పతాకాలను కొని, తాము ఒకనింతవరకు ధన సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

జనవాణి

ప్రకాశం సూచించిన పథకమే శరణ్యం

ఆర్యా,

ఆరోజు కారోజు ధరలు పెరుగుచున్నవి. అవకతవక ఆర్థిక విధానాల దుష్ఫలితములను సామాన్యులు అనుభవించుచున్నారు. ప్రభుత్వము జీతములు హెచ్చించినప్పుడల్లా ధరలు పెరుగుచున్నవి. ఈ విచిత్ర పరిస్థితికి వర్తకులు బాధ్యత వహించాలి. అవినీతిపరులైన ఉద్యోగులు కూడ కొంత బాధ్యతవహించాలి. హెచ్చు జీతములకు ఆందోళన చేయుట తెలిసిన ఉద్యోగులు ధరల తగ్గే మార్గములు అన్వేషించాలి

ప్రతివస్తువు ఉత్పత్తిస్థాయి నుండి కొనేవారి దగ్గరకు వచ్చువరకు ఏయేదశలలో ఎంతెంత లాభములలో మార్పుచెందుచున్నవో పరిశీలించుటకాకుడదు. దళారుల సంఖ్య ఎక్కువై ధరలుపెరుగవచ్చు ఇంతకన్నా కారణములు లేవు. కాని వర్తకబృందము విరాళములుస్వీకరించు. ఖరు వర్తకసరళి తీర్చ దిద్దుట ఎట్లు సాధ్యమగును? ప్రభుత్వం తమ ఉద్యోగుల ద్వారా పరిపాలిస్తుంది. అట్టి ఉద్యోగులు అవినీతికి పాల్పడకుండా. ఏయేచోట్ల ధరలు పెరుగుచున్నవో పరిశీలించి అదుపులో పెట్టడం దుర్లభంకాదు. ఉద్యోగులు తమకుకావలసిన సామగ్రులను సరసమైన ధరలకు ఉత్పత్తిస్థానం నుండి తెప్పించి సహకార సంఘాల ద్వారా పొందవచ్చును అందుకుప్రభుత్వం పుష్కల రవాణా సౌకర్యములు కలిగించతగును. నిత్యావసరము లన్నియు సహకార సంఘములద్వారా సప్లయి చేయవచ్చు. త్యజించ వీలయిన ఇతర అవసరములు తగ్గించు కొనాలి తద్వారా ఖర్చులు తగ్గించు కొనాలి. ఉద్యోగులే ధరలు హెచ్చింపునకు కారణములు అనేమించి అవి నీతికి పాల్పడినంత కాలము ఈ ధరల పెరుగుదల అరికట్టుట జరుగదు. ప్రేదుయూనియనులు, ఉద్యోగ సంఘములు ఎక్కువ జీతములకు ఆందోళన చేయుటే తప్ప ఖర్చుతగ్గించు మార్గములుగాని. ధరలు ఎచ్చట ఎందువలన పెరుగుచున్నదని ఆలోచించుటగాని, చేయకపోవడం దురదృష్టం.

ప్రభుత్వం సంస్థలనుండి వ్యక్తులను డి ధరలతగ్గించు మార్గములు సూచనలు త్వరితముగా ఆహ్వానించి, అట్టి సూచనలు జాగ్రతగా పరిశీలించి తగు చర్య వెంటనే తీసికొనాలి. కమిటీలు వేయుట, వాని రిపోర్టులు ఆలస్యమగుట చివరకు ఫలితము లేకపోవుట జరుగకూడదు.

ఇదివరలో స్వర్గీయ ప్రకాశంపంతులు గారు ప్రవేశపెట్టిన విక్రయ వినిమయ సహకార సంఘములు స్కీము ప్రకారము ఉత్పత్తి దారులు అన్ని వస్తువులు ఈ సహకార సంస్థలే నిర్ణయించిన ధరలకు అమ్మాలి. నిర్ణయించిన ధరలకు వినియోగ దారులకు అమ్మాలి అని శాసించారు. కోట్లకొలది మూల ధనముతో ఈ సంఘాలు ఏర్పాటు చేయబడినవి. ఇట్టి స్కీమును నాశనము చేయుటకు వర్తకబృందము తమ శాయశక్తుల ధనం వ్యయపరచి శ్రీ ప్రకాశంపంతులుగారి ప్రభుత్వమును కూలదోసి తద్వారా స్కీమునురద్దుచేశారు.ఇదిలోకవిదితమే. ఇటీవల అది తిరిగి ప్రవేశపెట్టాలి అని ఆందోళన లేవదీశారుగాని ప్రభుత్వం ఎందుకు అంగీకరించలేదో అనూహ్యము ఎప్పటికైనా ఆ స్కీము అమలు జరిగితే తప్పక ధరలు అదుపులో పెట్టవచ్చును. జీతములు పెంపు అవసరము ఉండదు. ఇంతకన్న గత్యంతరం లేదు.

కె. యస్. మూర్తి,
హైదరాబాద్.

* * *

ఎన్నికలలో విద్యార్థుల కర్తవ్యం

ఆర్యా,

యువకులు, విద్యార్థులు రాజకీయ రంగంలో ప్రవేశించి స్వార్థరహితులు. ప్రజాసేవాపరాయణులు జనజనానాయకులకు అండగానిలచి వారి విజయానికి కారకులు కారో అంతవరకు అసమర్థులే కేవలం ధనప్రభావంతో గుండాలు, లంచగొండ్లు సహాయంతో ఎన్నికలలో గెలుస్తూనే వస్తారు. ఇందువల్ల ప్రజాప్రభుత్వం దెబ్బతినుంది. స్వార్థపరులు ఎన్నిక కావడంవల్ల దేశాభివృద్ధికి తీవ్ర అవరోధ మేర్పడు తుంది. ఇటువంటి అన్యాయాలను నిరోధించడానికి, రాబోయే ఎన్నికలలో యువకులు పల్లెటూళ్లలో పర్యటించి స్తోమతగల వాయకులను ఎన్నుకోవడంలో తోడ్పడి ఉమ కనీస విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అభివృద్ధి నిరోధకులను సంఘవిచ్ఛిన్నకారకశక్తులను తొలగించడానికి యువకులందరూ కూడా సునంతటితంగా కృషి చేయకపోతే. ఎన్

వేతనాల హెచ్చింపు వల్ల అభివృద్ధి పథకాలకు దెబ్బ

ప్రధాని ఇందిరాగాంధీ వాదన

బరేలీ, ఫిబ్రవరి 5 (యు. యన్. ఐ.)

నెలసరి వేతనాలపై ఆధార పడిన ప్రజలు–ముఖ్యంగా ప్రభుత్వోద్యోగుల గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు సానుభూతి ప్రకటించారు. అయితే ప్రస్తుత పరిస్థితులలో వారి వేతనాలను హెచ్చించినట్టయితే అందువల్ల ప్రభుత్వంపై విపరీతమైన భారంపడుతుందని అన్నారు.

మొరాదాబాద్, రాంపూర్, బరేలీ పట్టణాలలో అధికసంఖ్యలో జనం హాజరైన బహిరంగ సభలలో శ్రీమతి గాంధీ ప్రసంగిస్తూ, కొంతకాలం పాటు ప్రజల సౌకర్యాల కంటె అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వవలసిఉన్నదని చెప్పారు. వేతనాలను హెచ్చించినట్టయితే అభివృద్ధి కార్యక్రమాలకు దెబ్బతగులుతుందని అన్నారు

ఇదిత్యాగాలు చేయవలసిన తరుణం కాని, అభివృద్ధి కార్యక్రమాలకు అంతరాయం కలిగించి, సమస్యలను మరింత అధికంచేసే గొంతెమ్మకోర్కెలు కోరరాదని ప్రధాని అన్నారు.

ఉత్తర ప్రదేశిలో ఐదురోజులు పర్యటించిన అనంతరం, శ్రీమతి గాంధీ నేడు ఢిల్లీకి వైదొలగే ముందు ఇక్కడ నిమాసాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ విజయావకాశాలు ఎప్పుడూ ఉన్నట్టే. ఆశాజనకంగా ఉన్నాయని అన్నారు. ఆమె తన పర్యటనపట్ల సంతృప్తి ప్రకటించి తను వెళ్ళిన ప్రతిచోటా ప్రజలు తనపట్ల కనపరచిన ఆదరాభిమానాలు తనను మిక్కిలి ఆనందపరచినట్టు కృతజ్ఞతా సూచికంగా చెప్పారు.

గత మూడేళ్ళుగా దేశంలో ఏర్పడిన తీవ్ర అవాంఛనీయ పరిస్థితి నూరు సంవత్సరాలక్రితం ఒకసారి ఏర్పడిందని తనకు చెప్పారనీ, అప్పుడు ఆకలిచావులు సంభవించాయనీ, అయితే ఇప్పుడు ఎన్ని కష్టాలు వచ్చినా, ఆహారంలేక జనం చనిపోయే పరిస్థితిని ప్రభుత్వం నిరోధిస్తుందని చెప్పారు.

గోవధను నిషేధించాలనే కోర్కెను అమె ప్రస్తావించి ఈ సమస్య పరిశీలనకు నియమించిన కమిటి, ఆర్థిక విషయాలలో సంబంధం కలిగిన అంశాలు ప్రజల అభిప్రాయాలతో సహా వివిధ అంశాల దృష్ట్యా ఈ సమస్యను పరిశీలించగలదని చెప్పారు.

కాంగ్రెస్ స్థానే పరిపాలనా బాధ్యతలను నిర్వహించకలిగిన శక్తివంతమైన ప్రతిపక్షం ఒకటైనా దేశంలో లేదని ప్రధాని అన్నారు.

సికిందరాబాద్‌లో కాంగ్రెస్ ఊరేగింపు

సికిందరాబాద్, ఫిబ్రవరి 6

సికిందరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో పని చేస్తున్న కార్యకర్తలు వారి ని బలపరుస్తున్న వారు నేడు గ్రెయిన్‌బజార్ దర్గాశాల నుండి ఒక పెద్ద ఊరేగింపు జరిపారు. ఈ ఊరేగింపులో పాల్గొన్న జనం సుమారు ఒక మైలు దూరం వ్యాపించారు. కాంగ్రెస్ జెండాలు నినాదాలు రాసిన అట్టలతో వేయికిపైగా సైకిళ్ళు మోటారుసైకిళ్ళు, మోటార్లు ఈ ఊరేగింపులో నడిచాయి, అసెంబ్లీకి శ్రీ కె.ఎస్. నారాయణకు లోక్‌సభకు శ్రీ బాకర్ అలీమీర్జాకు వోటు చేయాలని నినాదాలుచేస్తూ ఈ ఊరేగింపు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలోనూ తిరిగింది.

ధర్మశాల దగ్గర ఉదయం 8 గంటలకు బయలుదేరిన ఈ ఊరేగింపు తిరిగి, తిరిగి పగలు రెండు గంటలకు అక్కడికే చేరుకొన్నది ఈ ఊరేగింపు మొదటి నుండి చివరివరకు ఈ ఇద్దరు అభ్యర్థులు కూడా ఉన్నారు.

ఈ ఊరేగింపునకు శ్రీ మాడంరామచంద్రయ్య, శ్రీ ఎమ్.ఎ బాసిర్, శ్రీ ఎమ్. వి. కుమార్ నాయకత్వం వహించారు.

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పులేదని 'గార్డియన్' పత్రికవ్యాఖ్య

లండన్, ఫిబ్రవరి 6 (ఎ.పి)

భారతదేశంలో ఈనెల జరుగనున్న జనరల్ ఎన్నికలపై "గార్డియన్" పత్రిక శనివారంనాటి సంపాదకీయ వ్యాసంలో ఈ క్రింది విధంగా వ్యాఖ్యానించింది

"గత జనరల్ ఎన్నికల అనంతరం భారతీయులు రెండు యుద్ధాలను చవిచూశారు. అద్దరు ప్రధాన మంత్రులు మృతి చెందారు. మూడవ ప్రణాళిక, ఆరిగాలి వృద్ధి విషయంలో రేకెత్తించిన పెక్కు ఆశలు అడియాసలైనాయి. రూపాయి విలువను తగ్గించడం జరిగింది. గత రెండు సంవత్సరాలలో ఆహార పరిస్థితి విషమించి దారుణ పరిస్థితి నెర్పడింది"

గడచిన సంవత్సరం శాసన సభలలో కొందరు సభ్యుల అల్లరిప్రవర్తన, కలహాలు కులతత్వం విజృంభణ, రాజకీయ కక్షలు, ఆమరణ నిరాహారదీక్షలు, ఆత్మాహుతి సంకల్పాల ఫలితంగా దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థ భవిష్యత్తు గురించి అనుమానం కలుగుతున్నదని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ రిపబ్లిక్ దినోత్సవ సందేశంలో ఆవేదన వెలిబుచ్చారని ఆ పత్రిక పేర్కొన్నది

అయితే ఈకారణంవల్ల భారతీయులు తమదేశంలో ప్రజాస్వామ్యం గురించి నిస్పృహ చెందాలనా? అని ఆ పత్రిక ప్రశ్నించి. అట్టినిస్పృహకు ఆస్కారంలేదనీ, అయితే పద్దతులు నిష్కర్షగా మారగలవని వ్రాసింది. ప్రజాస్వామిక వ్యవస్థ జన్మస్థలం పశ్చిమ యూరప్. పశ్చిమయూరప్‌లో కూడా ఏపార్టీ ఓడదలకు రాకుండా ఇరవై సంవత్సరాలపాటు అధికారంలో ఉండలేదు. ప్రజాస్వామిక వ్యవస్థ విచ్ఛిన్నానికి సూచనలు అనిశాలిస్తున్న కొన్ని పరిణామాలు నిజానికి భారతదేశ పరిస్థితులకు అనుగుణమైన సరుకూర్పుల కోసం చేసిన యత్నాలు మాత్రమేనని ఆ పత్రిక వ్రాసింది.

కేంద్రం నుండి రాష్ట్రాలకూ అధికారం బదలీ జాతీయసమైక్యతకు భంగకరం కాదనీ అనలు జాతీయసమైక్యతకు ఇది ఎంతైన అవసరమని వ్రాసింది.

భారతదేశంలో ప్రజాస్వామికవ్యవస్థకు ప్రధాన శత్రువు హిందుమతతత్వ విజృంభణ కాగలదని నెహ్రూ చేసిన హెచ్చరిక నిజైనదేనని. అన్ని పార్టీలకు చెందిన నాయకులు ఎంతవరకు మతోన్మాదచర్యలను ప్రతిఘటించగలరనే విషయంపై ప్రజాస్వామ్య భవితవ్యం ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చునని ఆ పత్రిక వ్రాసింది

పరిపాలనా సంబంధమైన లోపాలవల్ల ప్రణాళికా లక్ష్యాల సాధనలో వైఫల్యం

ఆర్థిక పరిశోధనా సంస్థ అభిప్రాయం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

ఆర్థిక పరిశోధనా సంస్థకు చెందిన జాతీయ మండలి శ్రమతియ పంచవర్ష ప్రణాళిక ఆర్థిక వ్యవహారాలు సమీక్షిస్తూ ప్రకటించిన నివేదిక భౌతిక లక్ష్యాలలో లోపాలు విదేశీ మారక సంక్షోభం కొరత, ప్రణాళికా పథకాలను అమలు పరచడంలో లోపాలు ఉన్నట్టు వెల్లడించింది.

తృతీయ ప్రణాళిక ఆర్థికవ్యవహారాలను జాతీయ మండలి సమగ్రంగా పరిశీలించింది నాలుగవ ప్రణాళికారంభ సమయానికి మూడవప్రణాళికసాధించిన విజయాలను, ప్రణాళికా పథకాలను అమలు పచరడంలో సంప్రాప్తించిన లోపాలను ఈ నివేదిక వివరించింది.

పరిపాలనా వ్యవస్థలోని లోపాలు. పారిశ్రామిక స్తోమతను సక్రమంగా వినియోగించుకోక పోవడం పెక్కు పారిశ్రామిక ప్రాజెక్టులకు తగిన సాంకేతిక సిబ్బంది లేకపోడం అధిక వ్యయంతో రూపొందించడం మొదలైన కారణాల వల్ల భౌతిక లక్ష్యాలను సాధించడంలో లోపాలు సంప్రాప్తించినాయని ఈ నివేదికలో చెప్పారు.

వ్యవసాయోత్పత్తికి నిర్ణయించిన 80 శాతం లక్ష్యంలోను, సగభాగం మాత్రమే సమకూరింది పారిశ్రామికోత్పత్తి 75 శాతం పెరుగుతుందని ఆశించగా ఈ పెరుగుదల 38 శాతంమేరకు మాత్రమే పరిమితమైంది.

ఐదు సంవత్సరాల ప్రణాళికాకాలంలోను అన్ని సరకుల ధరలు 32 శాతం పెరిగినందుకు జాతీయ మండలిఆందోళనను వ్యక్తం చేసింది

మూడవ పంచవర్ష ప్రణాళికలోని వైఫల్యాలను ఈ నివేదికలో సూచిస్తూ వ్యవసాయోత్పత్తి ఏటా 8 శాతం పెరిగిందని చెప్పారు. గడచిన 15 సంవత్సరాలలోను వ్యవసాయ రంగంలో గోచరించిన అభివృద్ధి యెంత ఆశాజనకంగా వుండేది. తెలుస్తూవుంది. "పారిశ్రామిక రంగంలో పెక్కు నూతన పరిశ్రమలు నెలకొల్పబడినాయి. అనేక నూతన ఉత్పత్తులు మార్కెటులో ప్రవేశించినాయి. సాంకేతిక సిబ్బందికి విస్తృతంగా ఉద్యోగావకాశములు లభించినాయి. కమ్యూనికేషన్స్, ట్రాన్స్పోర్టు రంగంలో ప్రోత్సాహకరమైన పరిణామములు సంభవించాయి.

మూడవ ప్రణాళికానుభవంలో గోచరించిన లోపాలు నాలుగవ ప్రణాళికలోకూడా తిరిగి సంప్రాప్తించకుండా శ్రద్ధ వహించడం అవసరమని ఈ నివేదికలో హెచ్చరించారు. మూడవ ప్రణాళికా ఫలితాలు. నిర్ణయించిన లక్ష్యాలకు అనుగుణంగా వుండకపోవచ్చును. కాని ఈ పరిస్థితికి ప్లానింగు లోపమని నిందించరాదు.

ఉదాత్తమైన ఆశయాలతో భారీ పెట్టుబడి పథకాలతో మొత్తం 23,750 కోట్ల రూపాయలు పెట్టుబడితో రూపొందించిన నాలుగవ పంచవర్ష ప్రణాళిక, ఆర్థికరంగంలో ప్రస్తుతం గోచరిస్తున్న ఒత్తిడుల దృష్ట్యా. బృహత్తర పథకం కాగలదు.

దేశంలోని ప్రజలు పొదుపు చేసే ప్రమాణం కొద్ది సంవత్సరాల నుండి అత్యల్పస్థాయిలోవుండి ప్రభుత్వవ్యయం విపరీతంగా పెరుగుతూ విదేశీసహాయం లభించేఅవకాశాలు సక్రమంగా ఉన్నట్టి అనిశ్చిత పరిస్థితులలో. దేశాభివృద్ధిని లక్షించి ఇటువంటి బృహత్తర ప్రణాళికను "కొరత పెట్టుబడులతో" ఆర్థికోల్బణానికి దోహదం కలిగించినట్టి ప్రాతిపదికపై అమలుపరచడం ఎలా సాధ్యపడుతుందని ఎవ్వరైనను ఆశ్చర్యపడడం సంభవమని కూడా ఈ నివేదికలో చెప్పారు.

నాలుగవ ప్రణాళిక ముసాయిదాను ప్రకటించడానికి పూర్వమే, జాతీయ మండలి తాలూకు అధ్యయన బృందం మూడవ ప్రణాళికను సమగ్రంగా పరిశీలించింది. ఉత్పత్తి పెరుగుదల శాతం, తలసరి సగటున రాబడి ధరల పెరుగుదల మొదలైన వాటికి సంబంధించిన సంఖ్యావివరాలలో, రెండు పత్రాలలోను కొద్దిపాటి వ్యత్యాసం కనిపిస్తూంది.

పంచవర్ష ప్రణాళికా కాలంలో అభివృద్ధిప్రమాణానికి 5శాతం లక్ష్యంగా నిర్ణయించారు. కాని ఇట్టి అభివృద్ధి వాస్తవానికి 2 1/2 శాతానికంటె యెక్కువ వుండదని తెలుస్తూంది.

ప్రణాళికాకాలంలో సాలీనా జనాభా పెరుగుదల 2.4 శాతం తలసరి సగటు రాబడిగానిర్ణయించినఅంచనా 1.5శాతం ప్రమాణంగత రెండుప్రణాళికల కంటె వాస్తవానికి తక్కువగావుందని ఈనివేదికలో సూచించారు. మొదటి రెండవ ప్రణాళికలలో తలసరి సగటురాబడి 1.6 శాతం. 1.9శాతం

జాతీయాదాయం (1960-61) ధరలనుబట్టి) (1965-66వ సంవత్సరంలో దాదాపు 17 200కోట్లు రూపాయలు వుండవలసింది కాని జాతీయాదాయానికి నిర్ణయించిన లక్ష్యం 10 000కోట్లు రూపాయలని పేర్కొనడమైనది ఈనివేదిక వెల్లడించింది. ఐనప్పటికీ, నాలుగవ ప్రణాళికముసాయిదాలో1965-66లో జాతీయాదాయం 15 980కోటు రూపాయలుగా పేర్కొన్నారు.

మూడవప్రణాళికలో ప్రభుత్వ యాజమాన్య రంగానికి నిర్ణయించిన పెట్టుబడి లక్ష్యం 7 500 కోట్ల రూపాయలు. కాని కేంద్ర ప్రభుత్వం అనుసరించిన పన్నుల విధానాలవల్ల పెట్టుబడి లక్ష్యం 1 000 కోట్ల రూపాయలు పెరిగింది

కేంద్ర ప్రభుత్వం సమీకరించే నిధుల మొత్తం 8 666 కోట్ల రూపాయలు. విదేశీ సహాయంవల్ల లభించే నిధులు 2 520 కోట్ల రూపాయలు ప్రస్తుత సూచనలనుబట్టి నిధుల కొరత అదనంగా 280 కోట్లు రూపాయలు వుంటుందని తెలుస్తూంది

అదనపు నిధుల సేకరణకై రాష్ట్రాలకు కేటాయించిన పన్నుల విధింపు లక్ష్యం 610 కోట్లు రూపాయలు.

మధ్య తరగతి అధికాదాయ వర్గాలపై పన్నుల భారాన్ని మోపే విషయంలో పునరాలోచన చేయడం వాంఛనీయమని ఈ నివేదిక సూచించింది. లాభాలపై సర్‌టాక్సును రద్దు చేయాలని జాతీయ మండలి సిఫార్సు చేసింది వ్యవసాయ పన్నులు. అభివృద్ధి పన్నులు. మొదలైన వాటి ద్వారా గ్రామ ప్రాంతాల నుండి నిధులను సేకరించడానికి పటిష్టమైన చర్యలను తీసుకోవడం అవసరమని సూచించింది.

కేంద్రం, రాష్ట్రాలు అభివృద్ధికార్యక్రమాల క్రింద వెచ్చిస్తున్న నిధులను గురించి ప్రస్తావించి వ్యయం అపారంగా పెరిగినకారణాన కేంద్రం, రాష్ట్రాలు అదనంగా పన్నులను విధించవలసిన అగత్యం ఏర్పడిందని ఈ నివేదికలో చెప్పారు.

కలరా వ్యాధికి వనౌషధి

బొంబాయి ఫిబ్రవరి 6

హిమాలయాలలో దొరికే ఒక వనౌషధిఎంతతీవ్రమైన కలరావ్యాధి నైనా నయం చేస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రచురిస్తున్న ఒక మాసపత్రిక వెలడించినది.

"దారుహరిద" లేక "దారుహల్లి" అనే మొక్క నుండి ఈ ఔషధం తయారవుతుంది. స్థానికులు దీని "కమ్మత్తు" అని కూడా అంటారు. పాశ్చాత్యులు పెట్టిన పేరు "బెర్బెరిస్ అరిస్టాటా".

అజీర్తవల్లవచ్చేవిరోచనాలవ్యాధికి పూర్వం దారుహరిద కషాయాన్ని వాడితే అమోఘంగావని చేసేదట. ఇప్పుడు ఇందులో నుండి తయారు చేసిన మందుకు "బెర్బెరైన్" అని పేరు పెట్టారు.

హాఫ్‌కైన్ సంస్థ శాస్త్రజ్ఞుడు పట్మల్ బహుమతులు గ్రహీత అయిన డాక్టర్ ఎస్. కె దత్తా పరిశోధనలు జరిపి ఈ మందును తయారు చేసారు, ఈ ఔషధం పిల్లలకు బాగా పని చేస్తుందని అంటున్నారు.

చమురు బావికి అగ్ని ప్రమాదంపై న్యాయ విచారణ అవసరం

సహజవాయువుల కమిషన్ యూనియన్ నాయకుని విజ్ఞప్తి

గౌహతి, ఫిబ్రవరి 6 (యు. ఎన్. ఐ)

రుద్రసాగర్ చమురు బావిలో అగ్ని ప్రమాదానికి కారణం ఉన్న శాఖాధికారులపై పరమ మూర్ఖత్వమేన"ని, దీనిపై న్యాయవిచారణ జరిపించాలని "చమురు సహజవాయు కమిషన్ యూనియన్ కార్యవర్గ అధ్యక్షుడు నిన్నటి ప్రకటనలో పేర్కొన్నారు.

అగ్నిప్రమాదంవల్ల అనేకకోట్లరూపాయల నష్టం వాటిల్లినదని. అధికార ప్రకటన సక్రమమైనదిగా లేనందున శాఖీ ప్రకటన చేస్తున్నానని యూనియన్ అధ్యక్షుడు శ్రీ బి యన్. లోర్రుజారి వివరించారు.

గౌట్టాలంతో జావినిత్రవ్వేటప్పుడుఒక సూపరింటెండింగ్ ఇంజనీరుసలహాప్రకారం బురద ఉపయోగించేచోట నీరుఉపయోగించారని ఐతే ఇలా ఉపయోగించిత్రవ్వుతున్నప్పుడు అక్కడ పాడుపడ్డ ఒక అధికారికూడ లేడనీ శ్రీ లోర్రుజారి తన ప్రకటనలో ఆరోపించారు

జావిరుండి అత్యధిక పీడనశక్తిగల ఇంధన వాయువు వెలికి వస్తున్నప్పటికీ తగిన జాగ్రత్త చర్యలను తీసుకొనలేదు. జనవరి 8వ తేదీన విపరీత వేగంతో వాయువు బైటికి చిమ్మడం మొదలైనది. అధికారు లందరూ అరగంటలో అక్కడికి పరుగులుతీస్తూ వచ్చారు. ఐతే నేమి అందులో ఒక్కరుకూడా ధైర్యం చేసి పరిస్థితి తెలుసుకోవడానికైనా బాలి సమీపానికి వెళ్ల లేదు. ఎవరు మట్టుకు వారు ఎలా అక్కడి నుండి దూరంగా వెళ్లిపోవడమనేదే ఆలోచించుకున్నారు. జీపులు సిద్ధంచేసి పెట్టుకున్నారు. మరునాడు జావిలో నిప్పంటుకున్నది. ఒక్క యంత్రాన్ని గాని పరికరాన్ని గాని అక్కడినుండి ఇతరులకు తీసుకువచ్చే ప్రయత్నం జరగలేదు, అని అయన తెలియ జేసారు.

రోదసి నౌకలలో మిశ్రమవాయువు వాడకంపై చర్చ

వాషింగ్టన్, ఫిబ్రవరి 6

ముగ్గురు అమెరికన్ వ్యోమగాముల విషాద మరణంతో అంతరిక్షనౌకలలో వ్యోమగాముల వాతావరణకుగాను ఏర్పాటుచేసేశుద్ధ ఆమజని. "మిశ్రమ వాయు" పద్ధతుల మంచిచెడ్డలనుగురించి దేశవిదేశాల పత్రికలలో వాదోపవాదాలు జరుగుతున్నాయి.

రష్యన్ వారు శుద్ధఆమజని-నత్రజని మిశ్రమంకంటే అమెరికా ఉపయోగించే సూటినూరుపాళ్ళు ఆమజని ప్రమాదకరమైనదని కొందరు భావిస్తున్నారు

నిజానికి ఇందులో ఏ ఒక్క పద్ధతి పరిపక్వమైనట్టిది కాదు. రెండిటిలో ఉపయోగాలు ఉన్నవి ఇబ్బందులూ ఉన్నాయి. రెండూ ప్రమాద రహితమైనవి కాదు. రెండిటిలోను అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశాలున్నాయి

కాగా వీటికి ప్రత్యామ్నాయంగా సూచించే పద్ధతులు ఏవికూడా పరిపక్వమైన వేమీ కావు "పరిపక్వమైన" యంత్రాన్ని తయారు చేయటమనేది మానవుని చేతిలో పనికాదు అన్న సిద్ధాంతానికి లోబైనవే ఇవన్నీ.

మెర్క్యురీ, జెమిని కార్యక్రమాలను ప్రారంభించటానికి పూర్వంనుండీ శుద్ధ ఆమజనిలో ప్రేలుడు తత్వం ఉన్నదన్న సంగతి అమెరికా వ్యోమ విషయాల అధికారులకు తెలుసు.

మానవ అంతరిక్ష యాత్రలలో ఏ పద్ధతిని ఉపయోగించాలనే అంశంపై సుదీర్ఘచర్చలు జరిగిన అనంతరం, పరికరాలనుజాగ్రత్తగారూపొందించుకొన్నట్టయితే ఇట్టి ప్రమాదాలను నివారించవచ్చునని నిపుణులు నిర్ణయించారు.

రెండవ ప్రపంచయుద్ధం నాటినుంచి అమెరికా ఆకాశంలో ఎత్తులో ఎగిరే విమానాలలో శుద్ధఆమజనినే వాడుతూ దాని విషయంలో అపారఅనుభవం సాధించటం జరిగింది.

మెర్క్యురీ, జెమినీ వ్యోమయంత్రాలలో ఆమ్లజని పద్ధతిని అనుసరించి ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా కార్యక్రమాలను కొనసాగించటం దృష్ట్యా ఇదిబాగా పనిచేయగలదన్న నమ్మకం కల్గింది.

దీర్ఘకాలం ఈ వాతావరణంలో మనిషిఉండడంవల్ల దాని ప్రభావం మానవ శరీరం మీద ఎలాఉంటుందో తెలుసుకోవటానికి ఎంతో ప్రయత్నం జరిగింది. 14రోజులపాటు జరిగిన సుదీర్ఘ వ్యోమయంత్రాలద్వారా పొందిన అనుభవాన్ని బట్టిఇందువల్ల శరీరంపై దుష్ప్రభావాలు ఏవీఉండవన్న నమ్మకం ఏర్పడింది.

ఆమ్లజని-నత్రజని మిశ్రమవాయువు సహజ భూ వాతావరణాని అతిసన్నిహితంగా ఉంటుందని సోవియట్ ఇంజనీర్లు అంచనా కట్టారు. ఇనర్టు వైట్రోజన్‌తో ఆమ్లజనిని జాగాపల్చన చేసారు. అట్టి మిశ్రమ వాయువులో 20 శాతం ఆమ్లజని 80 శాతం నత్రజని ఉంటుంది

ఈ మిశ్రమ వాయువు కూడా ప్రమాద రహితమైనట్టిది. కాదు. ప్రేలుడు ప్రమాదం సంభవించవచ్చు. అయితే శుద్ధ ఆమజని అంటుకొన్నంత వేగంగా ఇది అంటుకొనదు.

ఆమ్లజని, ఉదజని మిశ్రమవాయువును పీల్చుకొనే పద్ధతిని ఎంచుకోటానికి సోవియట్ శాస్త్రజ్ఞులు తమ వ్యోమనౌకల వెలుపల లోపలికి తెరచుకొని ఉండే రంధ్రాలలో పెద్దపెద్ద ఉక్కుటాంకులను అమర్చవలసి వచ్చింది. మందసంలో ఉండే పీడనం భూమిపైగల పీడనశక్తికిదాదాపుసమానంగాఉంటుంది అట్టి పరిస్థితులలో వ్యోమనౌక ఉపరిభాగంలో హెచ్చు లీకేజీని నివారించటానికి బరువైన గట్టికవచాన్ని అమర్చవలసి ఉంటుంది.

మిశ్రమవాయువులో ఉండే ఆక్సిజన్ "శూన్యంలో నడిచినప్పుడు" అనుభవంలోకివచ్చింది. వ్యోమగామి మందసంనుంచి బయటికి వచ్చినప్పుడు అతడు స్వేచ్ఛగా విహరిస్తూ పని చేయవలసి ఉంటుంది ఒక్కొక్క చదరపు అంగుళం 15 పౌండ్ల బరువు చొప్పునఉండే ఆమ్లజని నత్రజని మిశ్రమవాయువులో నింపిన పీడనశక్తిగల వ్యోమ దుస్తులతో పని చేయటం, తిరగటం, చేతులు కాళ్లు త్రిప్పటం చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఈ పీడనశక్తిని తగ్గించాలంటే ఆమ్లజని ప్రభావాన్ని ప్రమాదరహితమైన మేరకు తగ్గించవలసి ఉంటుంది.

రష్యా నిర్వహించిన ఒకేఒక శూన్య విహారంలో ఈ ఇబ్బందిని అధిగమించటం జరిగింది. వ్యోమగామి మందసం నుంచి బయటికిపోబోయేముందు ఆమజని-నత్రజని ప్రమాణాలను మార్చటం జరిగింది. ఇట్లా మార్చటానికి ఒక క్లిష్టమైన విధానాన్ని అమలుజరుపవలసివచ్చింది సముద్రంలో మునిగేవారికి-లోతుకు వెళ్లిన తరువాత – పీడనపుంది (కంప్రెషన్ చేంబర్) ని ఏర్పాటుచేసినవిధంగా ఈ పని చేయటానికి కొన్ని గంటలు పట్టింది.

ఆమ్లజని హీలియమ్ వాయు మిశ్రమాన్ని వాడే విషయాన్ని గురించి అమెరికన్ శాస్త్రజ్ఞులు తుర్రుమంటూ పరిశీలించి అట్టే ఉపయోగంలేదని వదిలివేశారు. (హీలియం యువుకు (పేలుడు గుణంలేదు) అమెరికా నౌకాదళంవారు సముద్రంలో మునిగేవారికి దీన్ని ఉపయోగిస్తుంటారు

ఈ మిశ్రమ వాయువు మనిషి స్వరాన్ని మార్పు చేస్తుంది అలాంటప్పుడు భూతల కేంద్రాలకు వ్యోమగాములు ఏ సమాచారాలు స్పష్టంగా వినపడే అవకాశం ఉండదు.

అంతరిక్షంలో మానవుడు ఊపిరిపీల్చు విధానాలను రూపొందించటానికి ఈ విధానాలు ఉపయోగపడుతుంది.

ఎన్నికలలో అభ్యర్థుల వ్యక్తిత్వానికి విలువ ఇవ్వడం అవసరం

ఓటర్లకు దువ్వూరి సరసరాజు విజ్ఞప్తి

హైదరాబాదు (పి. టి ఐ)

పార్టీ విధానం కంటె పార్టీపైన ప్రభుత్వం ఆజమాయిషీలో ఉన్న ఈ దేశంలో పరిపాలనా నిర్వహణ వ్యవహారాలలో పాల్గొనడానికి పార్టీల ప్రమేయంలేని వ్యక్తులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకొనవలసిన సమయం ఆసన్నమైనట్టి రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ శ్రీ సరసరాజు కూడా పేర్కొడించారు.

ఇక్కడ జరిగిన పార్టీ రహిత ప్రజాస్వామ్యవాదుల సమ్మేళనాన్ని ఆయన ప్రారంభిస్తూ భారత రాజ్యాంగంలో ఒక పార్టీ ప్రభుత్వం ఉండాలనీ ఎక్కడ లేదన్నారు నేడు అధికారంలో ఉన్న పార్టీ ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వం స్థానే ఉద్భవించిన పార్టీ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు

సార్వత్రిక ఎన్నికలలో విజయాన్ని సాధించిన పార్టీ తరకు మెజారిటీ ఓటు రానప్పటికీ తనకు శాసన సభలలోఉండే సభ్యుల సంఖ్యాబలంతో తరచు ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నదని శ్రీ సరసరాజు అన్నారు. ఈ కారణాన పార్టీల ప్రమేయంలేని ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలన్న అభిప్రాయానికి అత్యంత ప్రాముఖ్యం చేకూరినట్టు అయిన పేర్కొన్నారు. రాజ్యాంగంలో జనవాక్యసేకరణకు అవకాశం కల్పించనిదానాన ఒకవేళ ఓటర్లకు తాము ఎన్నుకొన్న ప్రతినిధి అధికారంలో ఉంచకూడదన్న కోరిక కలిగినప్పటికీ ఆ విషయంలో వారు ఏమీ చేయలేకున్నారని శ్రీ సరసరాజు తెలిపారు.

ఎన్నికల నిర్వహణ యంత్రాంగం సక్రమంగా పనిచేయడానికి ఎన్నికల కమిషన్‌ను స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థగా రూపొందించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు కనీసం ఎన్నికల సమయంలో నైనా దీనిని పైవిధంగా ఏర్పాటు చేయడానికి చర్యలు తైకొనాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

ఓటర్లను విద్యావంతులుగా రూపొందించడానికి ప్రజాసంస్థలు కృషిచేసేటట్టు చూడవలసిందని శ్రీ సరసరాజు సమ్మేళనాన్ని కోరారు సమ్మేళనానికి ఆంధ్రా యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ శ్రీ కె. వి. గోపాలస్వామి అధ్యక్షత వహిస్తూ పరిపాలనానుభవంలేనివ్యక్తులు ప్రజాప్రతినిధులుగా అధికారంలోకి రాకుండా చూడవలసిందని విద్యార్థులకు లక్ష విజ్ఞప్తి చేసారు.

అంతకుముందు సమ్మేళనం కన్వీనర్ శ్రీ ఎస్. కె. ఆచార్య సభ్యులకు స్వాగత చెప్పి సమ్మేళనం ఉద్దేశాలు ఆశయాలు వివరించారు.

సమ్మేళనంలో ప్రసంగించిన ప్రముఖులలో శ్రీ పి ఎల్. ఖండారి, డాక్టర్ ఆర్. జి. రాంజీ శ్రీ కె. డి కటారియా, శ్రీ పి. వి. రాజగోపాల్, ప్రభృతులు ఉన్నారు. శ్రీయుతులు ఆలంఖుండ్రీ పి. వి. రాజగోపాల్ పి. కోదండరామయ్య మరవాళా చారి, చర్చలలో పాల్గొన్నారు.

సమ్మేళనం ఉద్దేశాలు ప్రజల్లో ప్రచారంలోకి తీసుకొని రావడానికి ఓటునిలువను ఓటర్లకు వివరించడానికి ఈ క్రింది వారితో ఒకకమిటీ ఏర్పాటైనది. శ్రీ ఎస్. కె. ఆచార్య (కన్వీనర్) శ్రీయుతులు పి. ఎల్. ఖండారీ, వి. ఎల్ నరసింహారావు కె. డి. కటారియా, వి. పి. రాజగోపాల్, డాక్టర్ ఆర్. డి. రాంజీ, మరవాళా చారి, ఆలంఖుండ్రీ పి. వి. రాజగోపాల్, టి. రామకృష్ణారావు (సభ్యులు)

ధరలు పెంచబోమని విద్యార్థులకు హోటల్ యజమానుల హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (ఎ. ఎన్. ఎస్.)

ఆకముందు తిరుబండారాల ధరలు పెంచకుండా ఇప్పుడు ఉన్న రేట్లపే కొనసాగించడానికి హోటల్ యజమానులు అంగీకరించినట్టు తెలుస్తున్నది.

స్టేట్ యూత్ సిండికేట్ అనే సంస్థ ప్రతినిధులు నగరంలోని హోటల్ యజమానుల ప్రతినిధుల మధ్య నిన్న ఒక ఒప్పందం కుదిరినట్టు తెలుస్తున్నది.

ఒప్పందం కుదురుకున్న ఈనెల 6వ తేదీ నుండి ఈనెల 27వ తేదీ మధ్య కాలంలో హోటళ్ళలో తిరుబండారాల ధరలు పెంచకుండా ఇదేరేట్లు కొనసాగించడానికి యజమానులు అంగీకరించారు.

నిన్న జరిగినసంయుక్త సమావేశంలో విద్యార్థుల ప్రతినిధులు కూడా పాల్గొన్నట్టు తెలుస్తున్నది.

ఫిబ్రవరి 27వ తేదీవరకు ఈ విషయంలో ఎట్టి ఆందోళనలు ప్రదర్శనలకు పూనుకోనకుండా ఉండడానికి విద్యార్థులు అంగీకరించినట్టు విద్యార్థుల కోర్కెలను సానుభూతిపూర్వకంగా పరిశీలించి నిర్ణయాలు తైకొనడానికి జిల్లాపరిషత్ కార్యాలయాలలోని హోటల్ యజమానుల సమావేశం ఏర్పాటు చేయడానికి యజమానుల ప్రతినిధులు అంగీకరించారని తెలిసినది

ఈ నెల 27వ తేదీ తరువాత విద్యార్థుల ప్రతినిధులు హోటల్ యజమానుల ప్రతినిధులు హైదరాబాదు జిల్లా కలెక్టరుతో సమావేశమై అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనడానికి ప్రయత్నిస్తారని తెలిసినది.

ఈ విషయంలో హోటల్ యజమానులకు ఇతోధిక సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు జిల్లా కలెక్టరును కోరనున్నట్టు తెలిసినది.

రాజులు, మహారాజులకు పోయిన అధికారాలు తిరిగి రావడంకల్ల

ఉజ్జయినీ సభలో జగజీవన్ రాం ప్రకటన

ఉజ్జయినీ ఫిబ్రవరి 6 (యు ఎన్ ఐ)

నాడు కోల్పోయిన అధికారాలు, పదవులు మొదలైన వాటిని తిరిగి పొందడానికి రాజులకు మహారాజులకు ఎట్టి పరిస్థితులలోను అవకాశం యివ్వడం జరుగదని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జగజీవన్ రామ్ మొన్న రాత్రి ఇక్కడ జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ స్పష్టం చేసారు.

నేడు దేశానికి య

షాంఘై నగరపాలనకు కమ్యూన్ ఏర్పాటు

(1వ పేజీ తరువాయి)

పార్టీని నిర్వహించడానికై "ప్రజా కమ్యూన్"ను నెలకొల్పినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించినది.

ప్యారిస్ కమ్యూన్‌పద్ధతిలో ఈ కమ్యూన్‌ను ఏర్పాటుచేస్తున్నారు.

ఫ్రాన్స్‌లో కేంద్రప్రభుత్వంపై 1871లో తిరుగుబాటు జరగినప్పుడు ప్యారిస్ నగరంలో కమ్యూన్ అను పేరుతో స్థానికంగా పోటీ ప్రభుత్వం ఏర్పాటు చేసారు.

మావో అనుకూలురు ప్రస్తుతంషాంఘైలో నెలకొల్పిన ప్రజాకమ్యూనిస్టును నిర్వహించడానికై 16మందిసభ్యులతో కమిటీని నియమించారు

నెగషిచెవాలో అధికారంలో ఉన్న [illegible] పెట్టుబడిదారీ అభివృద్ధి సంస్థలను అవలంబిస్తున్నది కాబట్టి దీనిని గద్దెదించాలని అవసరమైతే అరెస్టు చేయాలని మావో అనుకూలవర్గం ప్రధాన కార్యాలయం జారీచేసిన ప్రకటనలో విజ్ఞప్తి చేసినది.

కమ్యూనిస్టుపార్టీ నైరుతి చైనా శాఖ కార్యదర్శి లీ ఇంగ్ చువాన్, చైనా పార్లమెంటు స్థాయీ సంఘ ఉపాధ్యక్షుడు మాత్రమే గాక కమ్యూనిస్టు పార్టీ కేంద్ర పోలిట్ బ్యూరో సభ్యుడు కూడా.

తాయ్‌యువాన్‌లో ప్రజా కమ్యూన్

షాన్సీ ప్రాంతంలో గల తాయ్‌యువాన్‌లో ప్రజాకమ్యూన్‌ను నెలకొల్పినట్లు పెకింగ్‌లో గోడవార్తా పత్రికలు ప్రకటించినవి

గత ఆగస్టులో చైనా కమ్యూనిస్టు పార్టీ సర్వసభ్య సమావేశాల అనంతరం లీషావ్ చీ ఇంగ్ నియాన్‌పింగ్‌లు తమ అధికారాలను కోల్పోయారు అధికారాలు లేకుండా చేయడమయితే జరిగినది కాని లీషావ్ చీని అధ్యక్ష పదవినుండి తొలగించే అధికారం పార్లమెంట్‌కు మాత్రమే కలదు.

పార్లమెంట్‌లో తీర్మానంద్వారా లీషావ్ చీని తొలగించడానికిఅవసరమైన బలంలేనందున ఈ కమ్యూన్లు ఏర్పాటు ద్వారా హస్తగతం చేసుకొనడానికి మావో పూనుకున్నాడు

ఇది ఇలా ఉండగా గతపదిరోజులుగా దేశవ్యాప్తంగా రష్యా వ్యతిరేక ప్రదర్శనలు జరుగుతూ ఉన్నవి

రష్యన్ కుటుంబాలను తీసుకొనివెళ్లడానికి సైబీరియా నుండి వచ్చిన ఒక రష్యన్ విమానం పెకింగ్ విమానాశ్రయం నిబ్బంది సమ్మె ఫలితంగా ఈ విమానాశ్రయంలో దిగకుండా తిరిగి వెళ్లవలసి వచ్చింది

స్వదేశానికి తిరిగి వెడుతున్న రష్యా రాయబార కార్యాలయోద్యోగులకు వీడ్కోలు ఇవ్వడానికై పెకింగ్ విమానాశ్రయానికి వెళ్ళిన పోలెండ్ రాయబారి పైకొందరు ప్రదర్శకులు దాడి చేసి ఆయనను దుర్భాషలాడినారని ఆయన కారు అద్దాలు బద్దలుకొట్టినారని పెకింగ్‌నుండి ఏ. యఫ్. పి. విలేకరి తెలియజేసారు.

లండన్:- మాస్కోకు బయల్దేరడానికై పెకింగ్ విమానాశ్రయానికి వచ్చినప్పుడు పెక్కుమందిచైనీయులుతమపై దాడి చేశారనీ. పిల్లలను కొట్టారనీ పెకింగ్‌లోని రష్యా రాయబార కార్యాలయం నిబ్బంది భార్యలు చెప్పినట్లు మాస్కో రేడియో ప్రకటించినది.

ప్రధాని ఇందిరతో సాదిక్ చర్చలు

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 6 (యుఎన్ ఐ)

కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి యం సాదిక్ నేడు ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో సమావేశమైనారు. కాశ్మీర్‌లో కాంగ్రెస్ విజయావకాశాల గురించి వారు చర్చించి ఉంటారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రతిపక్ష అభ్యర్థుల నామినేషన్ పత్రాల నిరాకరణకు సంబంధించిన ఆరోపణలుకూడా ఆ సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తున్నది.

బొంబాయి రేవు పైలట్ల సమ్మెనుండిఆహారరవాణా నౌకల మినహాయింపు

బొంబాయి ఫిబ్రవరి 6 (పి. టి. ఐ)

ఆహారధాన్యాలు రవాణా చేస్తున్న నౌకలకు ఇతర ప్రధాన కార్యక్రమాలకు చెందిన నౌకలకూ సమ్మె వర్తింపచేయరాదనే అఖిలభారత రేవు కార్మికుల సమాఖ్య విజ్ఞప్తినిఅంగీకరించినట్లు సమ్మెచేస్తున్న పైలట్లు ప్రకటించారు.

బొంబాయి రేవులోని పైలట్లు, డ్రైడ్డింగ్ మాస్టర్లు. డాక్ మాస్టర్లు సమ్మెను పూర్తిగా బలపరుస్తున్నట్లు అఖిలభారత నౌకారేవు కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి ప్రకటించారు.

ప్రధాని అస్సామ్ పర్యటన రద్దు

గౌహతి ఫిబ్రవరి 6 (యు ఎన్. ఐ)

అస్సామ్ ఎన్నికల పర్యటనను ప్రధాని రద్దు చేసుకున్నట్లు కాంగ్రెస్ వర్గాలవారు తెలిపారు.

లోగడ కార్యక్రమం ప్రకారం ఆమె ఈనెల 9వ తేదీన గౌహతి రావలసి ఉన్నది. కానీ అదేరోజున పాట్నా వెళ్ళాలని తరువాత నిర్ణయించుకున్నారు.

గోవాలో పెజెంట్స్ వర్కర్స్ పార్టీ ఏర్పాటు నిర్ణయం

పానాజీ. ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

గోవా డయ్యూ డామన్ పెజెంట్స్, వర్కర్స్ పార్టీ పేరిట ఒక కొత్త పార్టీని ఏర్పాటు చేయాలని మహారాష్ట్ర వాదిగోమంతక్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ లావాండి అధ్యక్షతన నిన్న జరిగిన సమావేశంలో ప్రముఖులు నిర్ణయించారు.

సోషలిస్టు వ్యవస్థ ఏర్పాటే పార్టీ ధ్యేయంగా ఉండాలని ఆ సమావేశంలో రానున్న ఎన్నికలలో గోవా అసెంబ్లీకి పోటీ చేయాలని నిర్ణయించారు.

పదుగురుసభ్యులతో ఒక ఆడ్‌హాక్ కమిటీ ఏర్పాటయినది.

ప్రజా ప్రతినిధులచట్టం సవరణకు కాశ్మీర్ ప్రభుత్వ నిర్ణయం

ఆర్డినెన్స్ ముసాయిదా పరిశీలన

జమ్మూ ఫిబ్రవరి 6 (యు ఎన్ ఐ)

కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పిటిషన్లను విచారించే నిమిత్తం ఇద్దరు హైకోర్టు మాజీ న్యాయమూర్తులను కేంద్ర ఎలక్షన్ కమిషన్ నియమించడానికి అవకాశం కల్పించేందుకు వీలుగా ప్రజా ప్రతినిధుల చట్టాన్ని సవరించాలని కాశ్మీర్ ప్రభుత్వానికి శ్రీ కె.వి.కె సుందరం సూచించారు.

ఆ సూచనల ప్రకారం చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ జారీచేసే నిమిత్తం కాశ్మీర్ ప్రభుత్వం ఒక ముసాయిదాను పరిశీలిస్తున్నది.

వియత్నామ్ సమస్య పరిష్కారానికి త్రిదశ కార్యక్రమం

ఫ్రాన్స్‌ద్వారా రాబర్ కెన్నడీకి హానోయ్ సందేశం

న్యూయార్క్. ఫిబ్రవరి 6 (రాయిటర్)

రాబర్ట్ కెన్నెడీ గత వారం పారిస్‌లో ఉండగా శాంతి చర్చల గురించి హానోయ్‌నుండి ఒక వర్తమానం చేరినదనీ ఇతర వర్గాలద్వారా అమెరికాకు ఇంతవరకూ చేరిన అన్ని ప్రతిపాదనలకంటే అది వివరణాత్మకంగా ఉన్నదనీ మ్యాన్స్ మ్యాగజైన్ సంపాదక నిన్న ప్రకటించింది.

ఉత్తర వియత్నామ్‌పై విమాన దాడులకు అమెరికా స్వస్తి చెప్పిన అనంతరం త్రిదశ చర్చల కార్యక్రమం ద్వారా వియత్నామ్ సమస్య పరిష్కారానికి హానోయ్ ఆ సందేశంలో సుముఖత ప్రకటించింది.

ఆ పథకం ప్రకారం తొలిదశలో అమెరికా ఉత్తర వియత్నామ్ సంబంధాల గురించి ముఖాముఖి చర్చలు జరగాలి. దక్షిణ వియత్నామ్‌లో అమెరికా పాత్రను గురించి తరువాత హానోయ్ చర్చిస్తుంది. తుది ఘట్టంలో సంపూర్ణ పరిష్కార మార్గాల గురించి చర్చలు జరుపుతారు.

యూరప్ రాజ్యాలలో పది రోజుల పాటు పర్యటించి సెనేట్ సభ్యుడు రాబర్ట్ కెన్నెడీ గత శనివారంనాడే ఇక్కడకు వచ్చారు.

వియత్నామ్‌లోశాంతిసాధనామార్గాల అన్వేషణా కార్యక్రమాంలో మరికొన్ని రోజులలో ప్రముఖమైన ఘట్టాలు ఏర్పడవచ్చనిమాత్రమే ఇవ్వాళ్టి కెన్నెడీ చెప్తూవచ్చారుతప్ప హానోయ్ సందేశం గురించి కూడా ప్రస్తావించలేదు.

ఫ్రెంచి ప్రభుత్వం ద్వారా కెన్నెడీకి ఆ సందేశం అందినది

అది ఫ్రాన్స్ ఊహాగానమేనని ఆ సందేశంగురించి వాషింగ్టన్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తున్నది. అయితే హానోయ్ నుండే ఆ ప్రతిపాదనలతో కూడిన సందేశం వచ్చినదని ఫ్రెంచి అధికారులు స్పష్టంగా చెప్పారు.

ఆ తాజా పథకం ప్రకారమైతే లోగడ మాచించిన ప్రతిపాదనలలో కొన్నిటిని హానోయ్ మినహాయించవచ్చని తెలుస్తున్నది.

ఆస్ట్రేలియా జర్నలిస్టు వ్యాఖ్య

టోక్యో. ఫిబ్రవరి 6 (రాయిటర్)

శాంతిచర్చలకు సంసిద్ధత తెలపడం ద్వారా తాము సుహృద్భావ పూరితమైన వైఖరి ప్రదర్శించామనీ. అదే వైఖరి అమెరికా ప్రదర్శించవలసిఉన్నదని ఉత్తర వియత్నామ్ భావిస్తున్నట్లు హానోయ్‌నుండి ఆస్ట్రేలియా జర్నలిస్టు బుర్చెట్ వార్త పంపారు.

ఉత్తర వియత్నామ్‌పై విమాన దాడులకు స్వస్తి చెపితే అమెరికాలో చర్చలు జరపడానికి అనువైన పరిస్థితి ఏర్పడగలదని ఆయన తెలిపారు. ఉత్తర వియత్నామ్ విదేశాంగమంత్రి ఇటీవల చేసిన ప్రకటనను గురించి వివరిస్తూ కమ్యూనిస్టయిన ఆ జర్నలిస్టు ఈ విధంగా వ్రాసారు.

వియత్నామ్‌లో శాంతి సాధన చర్చలకు తానుసిద్ధమేననివదేవదే ప్రకటనలు చేస్తున్న అమెరికా చిత్తశుద్ధిని పరీక్షించడానికిహానోయ్ ఈ విధంగా సంసిద్ధత తెలిపినదని ఆయన పేర్కొన్నారు.

యొమియూరి అనే పత్రికకు పంపిన వార్తలో ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు.

"ప్రతిఘటనా శక్తి కొరవడ జేస్తే ఉత్తర విదేశాంగ మంత్రి [illegible] ప్రకటన చేసారనే అభిప్రాయంతో యుద్ధాన్ని మరింత తీవ్రం చేయడానికి ఇదేఆదునని వాషింగ్టన్ నిర్ణయానికి వస్తే అది పెద్ద అపరాధమే కాగలదు. అమెరికామరింత యుద్ధోన్మాద వైఖరిప్రదర్శించగలదనే విషయం హానోయ్‌కి తెలుసు. కాబట్టి ఆ పరిస్థితిని కూడా ఎదుర్కొనడానికి సిద్ధంగానే ఉన్నది.

"ఉత్తరవియత్నామ్‌పై బాంబుల వర్షం కురిపించడానికి స్వస్తి చెపితే చర్చలు జరపగలమని హానోయ్ ప్రకటించడానికి సామర్థ్యమే కారణం తప్ప బలహీనత కాదు.

"కొలుగు లక్షల మంది అమెరికా సైనికులు ఉండి కూడా దక్షిణ వియత్నామ్‌లో యుద్ధ గతిని మార్చలేకపోయిన మీదట. ఉత్తరవియత్నామ్‌పై రెండు సంవత్సరాల పాటుభారీ యెత్తున దాడులు జరిపి కూడా రణరాజకీయాలకు భంగం కలిగించ లేక పోయిన మీదటే హానోయ్ పై ప్రకటన చేసింది

"చర్చలకు పూర్వమే విమాన దాడులకు స్వస్తి జరగాలని నేడు మాట్లాడే వియత్నామ్ నాయకులు ఖండితంగా చెప్పారు.

"చర్చలు ప్రారంభమైతే 1968ఏప్రిల్‌లో ఉత్తర వియత్నామ్ ప్రధాని ఫామ్ వాన్ డాంగ్ చేసిన చతుర్సూత్ర పథకం ప్రాతిపదికపై రాజకీయసమస్య పరిష్కారం కావలసి ఉంటుందని హానోయ్‌లోని పరిశీలకులు భావిస్తున్నారు.

"ఆ పథకం ప్రధానంగా జెనీవా ఒప్పందాలకు అనుగుణంగా ఉన్నది. అమెరికా పరువు దక్కించుకుని తన సేనలను ఉపసంహరించుకోవడానికి కూడా దానిలో అవకాశం ఉన్నది.

"ఏ సైనిక కూటమిలోనూ ఉత్తర వియత్నామ్ చేరదనీ. దక్షిణ వియత్నామ్ స్వతంత్రాధికారాలతో తటస్థంగా ఉండాలనీ. దళవారీగా దీర్ఘకాలంలో రెండు ప్రాంతాల విలీనీకరణ జరగాలనే తమ వైఖరిని హానోయ్ పునరుద్ఘాటిస్తున్నది.

"జాన్సన్ కనుక జాగ్రత్తగా ఆ నాలుగు అంశాలను పరిశీలిస్తే పరిష్కారమార్గం కనిపిస్తుంది.

యుద్ధం కొనసాగితే అమెరికాకు తీవ్ర పరిస్థితి

వాషింగ్టన్. వియత్నామ్ యుద్ధం త్వరగానమ సిపోకపోతే అమెరికా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని సెనేట్ సభ్యుడు సిమింగ్‌టన్ హెచ్చరించారు.

తమ దేశ ప్రజలే వశపరచుకొన్న భూభాగాన్ని దక్షిణ వియత్నామ్ తిరిగి స్వాధీన పరచుకోలేనిపక్షంలో అటువంటి ప్రభుత్వాన్ని రక్షించడానికి అమెరికా తన ధనాన్ని. ప్రజల ప్రాణాలనూ బలి వేసుకోవడంలో అర్థంలేదని విదేశ వ్యవహారాల సంఘ సభ్యుడూ సైనిక వ్యవహారాల సంఘ సభ్యుడూ అయిన సేమింగ్టన్ విమర్శించారు.

టాన్‌జానియాలో బ్యాంకుల జాతీయానికి యోచన

దారుస్సలామ్. ఫిబ్రవరి 6 (ఎ.ఎఫ్.పి.)

బ్యాంకులను. భారీపరిశ్రమలను భీమ సంస్థలనూ జాతీయం చేయవచ్చని టాన్‌జానియా అధ్యక్షుడు నిన్న ప్రకటించారు.

టాన్‌జానియాలో సోషలిస్టు వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికార పక్షమైన టాను నిర్ణయంగైకొన్నదనీ. దాని ప్రకారం మంత్రికానీ పార్టీ నాయకుడుకానీ ప్రైవేటు సంస్థలలో వాటాలు ఉంచుకోరాదనీ ఆయన చెప్పారు.

ఖన్నా నామినేషన్ పత్రాలపై వచ్చిన రిట్ తోసివేత

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 6 (యు ఎస్. ఐ)

కేంద్ర గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ మెహరుచంద్ ఖన్నా నామినేషన్ పత్రాలను ఆమోదించవచ్చని ఢిల్లీ రిటర్నింగ్ అధికారి గైకొన్న నిర్ణయం రాజ్యాంగరీత్యా చెల్లదని పేర్కొంటూ ఇండియన్ అబ్జర్వర్ పత్రిక ఎడిటర్ శ్రీ దుర్గాదాస్ దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను ఢిల్లి హైకోర్టు డివిజన్ బెంచి నేడు త్రోసివుచ్చింది

ఎన్నికల పిటిషన్ రూపంలోవస్తే తప్ప ఎన్నికల విషయాలలో న్యాయస్థానం జోక్యం చేసుకోరాదని డివిజన్ బెంచి తీర్పుచెప్పింది. ప్రస్తుత సందర్భంలో అయితే రిటర్నింగ్ అధికారు నిర్ణయంలో పొరపాటుఉన్నా అది అతగా న్యాయమైనది కాదని న్యాయమూర్తులు తమతీర్పులో పేర్కొన్నారు.

పుష్పము మీ అదృష్టం చెప్ప [illegible]లదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగుతోందనేది [illegible]యైన దర్శను గురించిన్నీ మీరు అలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు తగ్గినుగు ఒక పుష్పం పేరున్నూ [illegible]రు వ్రాయు చేది. వెల వివరములున్నూ. పరిశీలనకు పిరునామాయున్నూ పంపగలరు వ్రాసిపంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్యం నిజమైన మూలంగా మేము గుణించి మీకు కార్డువ్రాసిన రోజులాగాయతు 12 మాసములలోను మీ యొక్క అదృష్టము లాభనష్టములు జీవిత మార్గము. ఏ ప్రవర్తనలో మీకు జయము కలుగునో. ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు. వార్తలు ఆలోగ్యవిషయం. పరదేశగమనము తీర్థయాత్రలు వివాహము. స్త్రీ సుఖం. సంతానం. నిధిని దేపములు లాటరీ. ఆకస్మిక ద్రవ్య లాభం మొదలగువానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1-పరీ పైసలకు మాత్రము వి. పి. గా పంపగలము (వి. పి చార్జీలు ప్రత్యేకం.) దుష్ప్రభావములేవైనా ఉన్న యెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మాపూలిపైన సంపలడును మేము పంపిన తోలుపా మీకు తృప్తిగా లేని యెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయగలరు

Pt: DEV DUTT SHASTRI, RAJ JYOTISHI
(ABS) Post Box No. 86 JULLUNDUR CITY.



ఎంతమాత్రం తిప్పలు పెట్టకుండా

పనిచేసే మేలిరకం

బజాజ్ ఎలెక్ట్రిక్ ఇస్త్రీ పెట్టెలు

ఆనేక మోడల్స్ కలవు. ఏ మోడల్ అయినా. ఏసైజు అయినా బజాజ్ ఎలెక్ట్రిక్ ఇస్త్రీ పెట్టెలు సర్వదా దక్కుగా పనిచేస్తువుంటవి. నమ్మకమైనవి. నిర్భయం పెట్టవు

బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్

Phone: 88-283 TEL

పిరమిడ్
ప్రగతికి
బాటవేస్తున్నది...



ఏరంగంలోనైనా దేశాభివృద్ధికి...
లక్షలాది ప్రజలు నివసించేందుకు ఇళ్ళుకట్టడానికి, అతి ముఖ్యమైన సరుకుల ఉత్పత్తికి ఫాక్టరీలు. మిల్లులు నిర్మించడానికి. వ్యాపార వాణిజ్యాలు వర్ధిల్లేందుకు సర్వీస్ రోడ్లు పొడిగించటానికి. అమాటకొస్తే. ఏనిర్మాణ కార్యకలాపంలోనైనా
పిరమిడ్ బ్రాండ్ పోర్ట్‌లాండ్ సిమెంట్
ప్రాథమిక అవసరంగా రుజువయింది. అన్ని కట్టడపు పనులకు అనిపిరమిడ్ వలె శాశ్వతంగా నిలిచియుండేందుకు ఆదర్శకంగా ఏది కోరుకొనదగినది!

పిరమిడ్ బ్రాండ్
పోర్ట్‌లాండ్ సిమెంట్

తయారుచేసినవారు:
పాణ్యం సిమెంట్స్ & మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సిమెంట్ నగర్ పో.ఆ. బుగ్గానిపల్లి ఆర్. ఎస్. కర్నూలు జిల్లా.
మార్కెటింగ్ ఏజెంట్లు:
పాణ్యం ఇండస్ట్రియల్ ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్
సిమెంట్ నగర్ పో. ఆ; కర్నూలు జిల్లా.

PCCP 4009

కుటుంబము అంతటికి ఫోస్‌ఫోమిన్ వల్ల ఆరోగ్యము కలుగును

ఫోస్‌ఫోమిన్ పండు రుచిగల ఆకుపచ్చ విటమిన్ టానిక్. దీనిలో విటమిన్ బి కాంప్లెక్స్ మరియు అనేక గ్లయిసరో ఫాస్ఫేట్లు గలవు. వాటివలన మీ కుటుంబము దారుఢ్యముగా, సరదాగా, ఆరోగ్యముగా నుండును. ఇంట్లో ఫోస్‌ఫోమిన్ ఉంచండి. దానితో అలసట, ఆయాసము ఇక ఎంత మాత్రమూ వుండవు. ఫోస్‌ఫోమిన్ శక్తి నిచ్చును. ఆకలిని అధికము చేయును. సహన శక్తిని పెంపొందించును. మరియు శరీరము యొక్క రోగ విరోధక శక్తిని ఎక్కువ చేయును. కుటుంబములో అంతా ఆరోగ్యముగా వుండడానికి రహస్యం ఫోస్‌ఫోమిన్.

SQUIBB TTT

® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్, ఇన్కార్పొరేటెడ్ వారి లైసెన్స్ క్రింద మాత్రమే ఉత్పత్తి చేసినది: దీని తయారీదారులు కరంచంద్ థాపర్ అండ్ బ్రదర్స్ లిమిటెడ్

SARABHAI CHEMICALS

వాణిజ్యభూమి

బొంబాయి స్టాక్ మార్కెట్ లో స్టీల్స్, టెక్స్‌టయిల్స్ పేర్ల ధరల పెరుగుదల

బొంబాయి. ఫిబ్రవరి 6

బొంబాయి స్టాక్ మార్కెట్ లో నేడు ప్రారంభమైన కొత్త కాలాల వ్యాపారం చాలా ఆశాజనకంగా ఉంది. కాటా ఆర్డినరి వాటాలకు స్టాండర్డ్ మిల్స్, ఇండియన్ డైస్టఫ్. కాటా లోలోమోటివ్ వాటాలకు మంచిగిరాకీ లభించి వాటి ధరలు పెరుగుదలలో కొత్త స్థాయిని అందుకున్నాయి.

స్టీల్స్‌లో కాటా ఆర్డినరి వాటాలలో 157-00, 156-25 మధ్యవ్యాపారం జరిగి చివరకు 154-00నుండి 156-75కి పెరిగింది. ఇండియన్ ఐరన్స్ వాటాలధర 31-50కి పెరిగింది.

టెక్ స్టయిల్స్‌లో సెంచరిమిల్స్ 666-00 వద్ద, స్వదేశి 165-00 వద్ద, బొంబాయి డైయింగ్స్ 49-30 వద్ద మెరుగుగా ఉండగా స్టాండర్డు 421-00 వద్ద ప్రారంభమై 452-00వరకు పెరిగి చివరకు 444-00వద్ద ముగిసింది కోహినూర్ 217-00 నుండి 212-00 కి తగ్గింది.

మిశ్రమజాబితాలో ఇండియన్ డైస్టఫ్ వాటాలధర 239-00 నుండి 247-00 కి. కాటాలోలోమోటివ్ 242-50 నుండి 248-50 కి పెరిగాయి. నేషనల్ రేయాన్స్ వాటాలధర 514-00 వరకు పెరిగి చివరకు 508-00 కి తగ్గింది. హిందుస్తాన్ మోటార్స్ 18-28 వద్ద తగ్గు స్థాయిలో ముగిసింది. సిండియాస్టీమ్ 14-16 వద్ద, ప్రీమియర్ ఆటో 88-30 వద్ద, ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 256-00 వద్ద మెరుగుగా ఉన్నాయి. వోల్టాస్ వాటాలు అసోసి 216-00 వద్ద (ఎక్స్‌డివిడెండ్) అసోసియేటెడ్ సిమెంట్స్‌లో 138-50 వద్ద వ్యాపారం జరిగింది.

నగరజాబితాలో మహేంద్రా మహీంద్రా వాటాలధర 15 శాతం బరోడా రేయాన్స్ 85-00కి. నాథ్ ఇండియావిస్ కోట్ 181-00కి స్వల్పంగా పెరిగాయి.

చేర్ల ధరల పోకడ:- (బ్రాకెట్లలో అంకెలు పెరుగుదలను సూచిస్తాయి). చేర్ల ధరలు వరుసక్రమంగా ప్రారంభ ధర, గరిష్టధర, కనిష్టధర, ముగింపు ధర క్రిందటిముగింపుధర, తేడా:-

స్టీల్స్:- కాటా ఆర్డినరి 156-50 157-00, 156-25, 156-75, 154-00 (2-75), ఇండియన్ ఐరన్ 31-45, 31-55, 31-45, 31-50, 31-40 (0-10).

టెక్ స్టయిల్స్:- బొంబాయి డైయింగ్స్ 49-10, 49-30; 48-80, 49-30, 48-80, (0-50), సెంచరీ మిల్స్ 666-00, 670-50, 665-50, 666-00, 663-50 (2-50). కోహినూర్ 215-00; 215-00, 212-00, 212-00, 217-00 (తగ్గుదల 5-00), స్టాండర్డ్ 425-00, 452-00; 428-00 444-00, 421-00, (28-00): స్వదేశి 163-00) 165-00 168-00, 165-00, 163-00. (2-00).

మిశ్రమజాబితా:- అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 138-50; 139-00; 137-50; 138-50: 147-00: (0-50); బెలాపూర్ సుగర్ 99-00; 100-00; 99-00: 99-00: 99-00; బొంబాయి బ్రూమా పాతది 45-50, 45-50; 44-60, 44-60; 45-00 (తగ్గుదల 0-40, నేషనల్ రేయాన్స్ 507-50; 514-00: 507-50; 508-00: 509-00 (తగ్గుదల 1-0) హిందుస్తాన్ మోటార్స్ 18-52; 18-52; 18-20: 18-28; 18-60 (తగ్గుదల 0-32); ప్రీమియర్ ఆటో 87-00; 88-70, 86-00, 88-30, 87-00 (1-30), ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 254-00; 257-00, 254-00, 256-00, 252-00 (4-00 ; సిండియా 14-16, 14-24, 14-16, 14-16, 14-04 (0-12); కాటాకెమికల్ 18-96, 18-96, 18-84, 18-84, 18-72, (0-12); కాటాలోలోకో 248-00, 250-50, 245-50, 248-50, 242-50(6-00); వోల్టాస్ 211-00, 216-00, 211-00 216-00, 221-00, (7-00).

నూనెగింజలధరలు

బొంబాయి, ఫిబ్రవరి 6

నేడు బొంబాయి మార్కెట్ లో నూనెగింజల ధరలు తగుదల చూపాయి. మొత్తంమీద అముదాలలో 5 వేల క్వింటాండ్ల వ్యాపారం జరిగింది.

అముదాలు (ఏప్రిల్) ప్రారంభధర 145-37, ముగింపుధర 143-87.

వేరుసెనగ రెడి 106-50 వేరుసెనగ నూనె రెడి 45-60.

అవిసెలు (ఏప్రిల్) 166-25.

హైదరాబాద్ స్టాక్ మార్కెట్

హైదరాబాద్. ఫిబ్రవరి 6

హైదరాబాద్ స్టాక్ మార్కెట్ లో నేడు వ్యాపారం నేడు మందకొడిగా ప్రారంభమై ఏ కంపెనీలవాటాలలోనూ కూడా బేరాలు దమీ జరగలేదు.

ముగింపు ధరలు (ఫిబ్రవరి 6)

ఆర్డినరి వాటాలజాబితా:-

చెక్ స్టయిల్స్:-అజంజాహి 40-00 డి.వి.ఆర్. 50-00. ఎమ్ ఎస్. కె. 1-00, సిర్ సిల్క్ 8-75: ఉస్మాన్ షాహి 25-00. సూర్యలక్ష్మి కాటన్ 10-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 10-00: వెస్టర్న్ చెక్ స్టయిల్స్ 100-00. తెలంగాణా స్పిన్నింగ్ 10-00. విజయాస్పిన్నింగ్ 10-00, ఆంధ్రా కాటన్ 100-00. మదనపల్లి స్పిన్నింగ్ 25-09 సూపర్ స్పిన్నింగ్ 100-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మ్ స్యూటికల్స్ 15-00. కెమికల్ ఫెర్టిలైజర్స్ 6-37 బయో కెమికల్ అండ్ సింథెటిక్స్ 3-10 కోరమాండల్ ఫెర్టిలైజర్స్9-12 హిందుస్తాన్ పోలిమర్స్ 100-00: హిందుస్తాన్ పోలిమర్స్ కొంత భావం చెల్లించినది 75-00

పేపర్స్:- సిర్పూర్ పేపర్ 13-81.

సుగర్స్:- నిజామ్‌సుగర్స్ 46-00.

ఇంజనీరింగ్స్:- సింగరేణి కాలరీస్ 8-40, వజీర్ సుల్తాన్ 24-09. తుంగభద్రాఇండస్ట్రీస్ 14-25, హైదరాబాద్ రోలర్ ఫ్లోర్ 5-75. ఆస్బెస్టాస్ సిమెంట్ 32-00. పోటరీస్ 12-00 వన్యమ్ సిమెంట్ 92-00, ఇండియన్ డెటోనేటర్స్ 108-83, ఆటోఫిన్ లిమిటెడ్ 46-00. శ్రీరామ్ రిఫ్రిజిరేషన్ 10-00, ఉషా ఫ్లోర్ 5-00.

ప్రిఫరెన్స్ వాటాల జాబితా:-

చెక్ స్టయిల్స్:- సిర్ సిల్క్ 6శాతం 125-00. ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.3 శాతం 100-00. సూర్యలక్ష్మి కాటన్ 9.5 శాతం 10-00, వెస్టర్న్ చెక్ స్టయిల్స్ 9.5శాతం 100-00 తెలంగాణా స్పిన్నింగ్ 9.3 శాతం 10-00; విజయాస్పిన్నింగ్ 9.5 శాతం 100-00; ఆంధ్రాకాటన్ 9.5 శాతం 100-00: మదన్‌పల్లి స్పిన్నింగ్ 9.5 శాతం 50-00 సూపర్ స్పిన్నింగ్ 10 శాతం 50-00.

మిశ్రమ జాబితా:- నిజామ్‌సుగర్ 5 శాతం 17-00: నిజామ్‌సుగర్ 4 శాతం 15-00; సిర్పూర్ పేపర్ 6శాతం 81-00: వజీర్ సుల్తాన్ 7శాతం78-00; వన్యమ్‌సిమెంట్స్ 9.3 శాతం 92-54; ఆంధ్రాఫౌండ్రి 9.5 శాతం 100-00: ఉషాఫ్లోర్ 10 శాతం 50-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం(1976) 88-00; 4 1/2 శాతం (1974)88-00 4 1/4 శాతం (1970)90-00;(1972) 88-00, 4 శాతం (1967) (95-00) (1968) 94-00, (1969) 92-00, (1971) 86-00,5 1/2 శాతం(1977) 93-00, (1978) 91-25, హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1968) 97-00.

విద్యుచ్ఛక్తి బాండ్లు:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00; 4 3/4 శాతం (1975) 94-00; 5 శాతం (1976) 88-00;5 3/4 శాతం(1977)89-00.

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

రైల్వేలు :- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00, ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

నగర మార్కెట్

హైదరాబాద్. ఫిబ్రవరి 6

రెడి ధరలు:-

అముదాలు 148-00,

అముదం 33-50.

వేరుసెనగ 175-00,

వేరుసెనగ నూనె 45-00,

వేరుసెనగ కేకు 47-00.

మద్రాసుస్టాక్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 6

మద్రాసుస్టాక్ మార్కెట్ లో ఈ వారం వ్యాపారం నేడు చురుకుగా ప్రారంభమై బేరాలు ముఖ్యంగా మిశ్రమజాబితాలోని కంపెనీల వాటాలలో జరిగాయి.

ప్లాంటింగ్స్‌లో బ్లూమౌంటెన్స్ వాటాలలో క్రిందటి ముగింపుధర స్థాయిలోనే వ్యాపారం జరిగింది.

టెక్ స్టయిల్స్‌లో మదురమిల్స్ వాటాలధర 15 పైసలు పెరిగింది.

మిశ్రమజాబితాలో ఇండియా సిమెంట్స్ వాటాలుధరలో మార్పు లేకుండా చేతులుమారగా, అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ వాటాలధర 23 పైసలు మెట్టూరుకెమికల్స్ 5 పైసలు తగ్గాయి.

ముగింపు ధరలు

(ఫిబ్రవరి 6)

కాటాన్ సుగర్స్ 6-25: బ్లూమౌంటెన్స్ 2-03; కొచిన్ మలబార్స్ 7-00! కన్సాలిడేటెడ్ కాఫీ 24-10; కాక్ కరీలాన్ వ్యాలీ 3-27; పెరియార్ మలై 3-55; లక్ష్మి 98-00; మదురమిల్స్ 10-25; టాక్ ఇండియా ఎస్ కోల్ 180-00; తిరువాన్కూర్ రేయాన్స్ 14-00; అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 15-87; ఆశోక్ లేల్యాండ్స్ 6-33; దాల్మియాసిమెంట్ 13-45; ఇండియా సిమెంట్ 5-65; మెట్టూర్ కెమికల్స్ 9-10.

సెక్యూరిటీలు: భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985) 3-50; (1986) 92-25; 4 1/4శాతం (1970) మద్రాసు 95-00 4 1/2 శాతం (1972) మద్రాసు 92-00 4 1/2 శాతం (1974) మద్రాసు 90-50

బ్యాంకులు: ఇండియన్ బ్యాంక్ 152-00; పంజాబ్ నేషనల్ బ్యాంకు 21-37.

సుగర్స్:ఆంధ్రా 12-40; కె.సి.పి. 12-50; కావేరి 84-50; ఇ. ఐ. డి. 16-90; మైసూర్ 9-90.

రబ్బర్స్: కైలాసి 5-15; మలంకరా 27-75; రాజగిరి 35-15 వైకుండం 36-44

టీ: దేవమోలా 25-00; హైలెజూరియా 10-40; హైల్యాండ్ 13-25; నాన్‌సుచ్ 25-50; పార్క్ సైడ్ 32-74; పీర్ మేడ్ 25-25; యునైటెడ్ నీలగిరి 20-10.

కాఫీ:- కాఫీ ల్యాండ్స్ 17-60, రాజేంద్ర 18-25.

టెక్ స్టయిల్స్:- బెంగుళూర్ వుల్రన్స్ 128-00; బకింగ్ హామ్ 115-00; కోయంబత్తూర్ కాటన్ 115-00. కోయంబత్తూర్ పయోనీర్ 150-00, ధనలక్ష్మి 180-0 మెట్టూర్ 158-00 ప్రీమియర్ 232-40; రాజలక్ష్మి 59-00; వాసంత్ 189-00, వెంకటేశ్ 127-76.

సిమెంట్స్:- బరిస్సా 11-60.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 4-25; తిరువాన్కూరు కెమికల్స్ 21-25.

ట్రాన్స్పోర్ట్స్:-స్టాండర్డ్ మోటార్స్ 9-62. ట్యూబ్ ఇన్వెస్ట్ మెంట్స్ 65 25.

మిశ్రమ జాబితా:- బిన్నీ 180-82, కార్బొరండమ్ 178-00, మద్రాసు రబ్బర్ 12-50, ప్యారీ కన్ఫెక్షనరి 2-50 రాలీ ఇండియా 125-00. టెక్స్‌టూల్స్ 60-00; యునైటెడ్ బ్రెవెరీస్ 22-50. వెస్టరన్ ఇండియా ప్లయిఉడ్స్ 105-31.

కలకత్తాస్టాక్ మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 6

(ముగింపు ధరలు)

క్లియర్డ్ సెక్యూరిటీలు;-బిరా జనవరి 26-95. డన్‌లప్ రబ్బర్ 22-80 గెస్ట్‌కీన్‌విలియమ్స్ 17-30హిందుస్తాన్ మోటార్స్ 18-24, వజీరాజనవరి 12-19. ఇండియన్ అల్యూమినియమ్ 30-65. ఇండియన్ టాబర్ 2-92, ఇండియన్ ఐరన్ 31-50, జైపూర్ ఉద్యోగ్ 11-15. కేశోరామ్ ఇండస్ట్రీస్ 24-05. ఓరియంట్ పేపర్ 41-65, బరిస్సా సిమెంట్ 11-70, రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 8-69, టెక్ స్టయిల్ మెషినరి 19-50.

నాన్ క్లియర్డు సెక్యూరిటీలు:- 3 శాతం రుణం (1986) 53-75, 3 శాతం రుణం (1970-75) 88-40. 4 శాతం రుణం (1970) 98-25. 4 శాతం రుణం (1973) 95.60.

బ్యాంకులు:-హిందుస్తాన్ కామర్షియల్ 9-00, యునైటెడ్ (10-00) 7-94.

కాటన్స్:- భారత్ కామర్స్16-69;

బొగ్గు:- భారత్ 2-50. సెంట్రల్ ఇండియా 6-81. థెమో మెయిన్ 1-94. పెంబ్ వ్యాలీ 10-12. సౌత్ కరన్‌పురా 7-06, వెస్టరన్ బెంగాల్ 6-81.

జనవరి:-గ్యాంజెసి 7-19.లాన్స్ డౌన్ 120-00, మేగ్నా 6-31, న్యూ సెంట్రల్ 7-37.

ఇంజనీరింగ్స్:-భారత్ బాల్ బేరింగ్ 9-69, కలకత్తా స్టీల్ 11-87,ఎల్ స్టీల్ స్టాటింగ్ 9-37, హిందుస్తాన్ వైర్ 9-50. హోల్స్‌మెటల్ విన్‌డో 4-12, ఇండియన్ స్టాండర్డ్ వ్యాగన్ 13-12. ఇండస్ట్రియల్ కంపెనర్స్ 14-00. ఇండియన్ స్టీల్ అండ్ వైర్ 29-12. జయ్‌ఇంజనీరింగ్ 9-69, కుమర్ ధూబి 4-00, మెషినరి మాన్యుఫాక్చరింగ్ 11-75 ప్యాంకీస్టీల్ 9-25. వెల్మన్ ఇన్ క్యాండిసెంట్ 13-50.

మగర్స్:- క్యారూ 10-50, ఎసి, కె.జి. 6-19.

టీ:- బడాదిఘి 11-94, బిర్పరా 129-00, బిష్‌వాథ్ 8-50, దుపాగుడ్ 13-50. గైర్‌ఖట్టా 7-37, హసిమరా 6-65, జేజ్‌పూర్ 14-12

మిశ్రమజాబితా:- అశోకాసిమెంట్ 9-25. బెంగాల్ పాటరీస్ 3-19, దాల్మియా 14-19 సోన్ వ్యాలి4-19 కెమికల్స్ అండ్ పైలర్స్ 35-37. బెహారస్ ఎలెక్ట్రిక్ 13-19, కలకత్తా ఎలెక్ట్రిక్ 15-81, అల్బియన్ ప్లయిఉడ్ 2-12, అల్యూమినియమ్ కార్పొరేషన్ 11-75, అమెరికన్ రిఫిజిరేటర్స్ 13-25. ఆంగెలో బ్రదర్స్ 15-50, ఏషియాటిక్ అక్సిజన్ 5-00. ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ 14-06, గుడ్ ఇయర్ 25-87, గ్రాఫైట్ ఇండియా 14-12,హిందుస్తాన్ అల్యూమినియమ్ 28-06,ఇంపీరియల్ టొబాకో9-19, ఇండియన్ అక్సిజన్ 17-06.ఇంకెక్ బైర్ 7-37. జార్డైన్ 69-50, ఇండియన్ కార్బన్ 20-00, మద్రాసు రబ్బర్ 11-75; మెటల్ డిస్ట్రిబ్యూటర్స్7-31 మల్లి మెటల్స్ 5-06. మోహన్ మీకిన్ బ్రెవెరీస్ 15-75. నేషనల్ స్టాండర్డ్ డంకన్ 87-00 ఫిలిప్స్ కార్బన్ 20-50, ఫిలిప్స్ ఇండియా 24-50, సిర్ సిల్క్ 8-87, స్టువార్ట్స్ అండ్ లాయిడ్ 18-00, యూనియన్ కార్బైడ్ 31-62. యూనివర్సల్ కేబుల్ 15-81, యూనివర్సల్ ఎలెక్ట్రిక్ 9-81, ఉషామార్టిన్ 13-75. వాల్ పోర్డ్ కొత్తది 1-84, వూల్ కూంబర్స్ 7-50. ఇండో లర్మా పెట్రోల్ 12-75. జల్లాపూర్ పేపర్ 15-62, శేషశాయి 6-12, టిటాఘడ్ 9-56 స్టార్ 8-06, సిర్పూర్ 18-16. మిడ్నపూర్ కమర్షియల్ 47-75. ఇండియా స్లిప్‌షిప్ 9-31.

ప్రిఫరెన్స్‌వాటాలు:- బుర్రాకూర్ బొగ్గు (రెండవది) 4-75. కరన్‌పురా 40-00. డంకన్ బ్రదర్స్ 49-50. డన్‌లప్ (ప్రథమ) 89-00. టిటాఘడ్ (రెండవది) 57-00.

బొంబయి మార్కెట్

సోమవారం, 6-2-1967

వెండిరెడి	371-00
లవంగాలు	290-00
మిరియాలు	192-00
పాదరసము	7350-00
పుదీన	116-00
కర్పూరం	27-00

నూనెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దవి	106-50
నిజాం	108-00
కోరమాండల్ రెడి	112-50
అవిసె చిన్నవి	88-00
అవిసె పెద్దవి రెడి	84-00
అవిసెనూనె రెడి	43-50
అముదాలు (మద్రాసు)	73-50
అముదాలు పెద్దవి	71-50
వేరుసెనగ నూనె	45-60
కొబ్బరినూనె రెడి	47-00

నగరంలో ఎన్నికల విశేషాలు :

చార్మినార్ నియోజకవర్గంలో జనసంఘం, మజ్లిస్‌లనుండి కాంగ్రెస్‌కు తీవ్రపోటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్. ఫిబ్రవరి 6

హైదరాబాద్ నగరంలో చార్మినార్ నియోజకవర్గంనుండి పోటీచేస్తున్న రాష్ట్రహోమ్‌మంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్‌కు జనసంఘ్. ఎస్. ఎస్. పి మజ్లిస్ అభ్యర్థులనుండి తీవ్రపోటీఉన్నందున ఎన్నికల పలితాన్ని గురించిజోస్యం చెప్పడం తేలిక కాదు.

ఈ నియోజక వర్గంలోని 62 476 మంది వోటర్లలో అధిక సంఖ్యాకులు ఫలానా అభ్యర్థిని లేదా పార్టిని బలపరచడానికి నిశ్చయించుకున్న సూచనలు లేనప్పటికీ. అభ్యర్థులు ఎవరికి వారే తమ విజయావకాశాల గురించి దృఢవిశ్వాసంతో ఉండడమే అందుకు కారణం.

జనసంఘ్ మజ్లిస్ పార్టీలు ఏర్పాటు చేస్తున్న ఎన్నికల ప్రచారసభలకు చాలా ఎక్కువసంఖ్యలో జనం హాజరౌతున్నారు. కాంగ్రెస్ సభలకూ చాలా మంది వస్తున్నారు. అయితే సభలకు హాజరైన జనసంఖ్యనుబట్టి ఎవరికి వోటు వేస్తారని చెప్పడం పొరపాటు కాగలదనీ, ప్రతిపక్షాలవారి వాదం వినాలనే ఉత్సాహంతో సభలకు జనం వస్తారని ఒక సీనియర్ కాంగ్రెస్ వాది అన్నారు. ప్రజాభిప్రాయం కాంగ్రెస్‌కు సుముఖంగాఉన్నట్టు ఆ కాంగ్రెస్ వాది తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

అయితే ప్రతిపక్షాల ప్రచారం దీనికి భిన్నంగాఉన్నది. కాంగ్రెస్‌లో విసిగిపోయిన ప్రజానీకం, దేశంలో వాస్తవిక పరిస్థితివిమిటో తెలుసుకోవాలన్న అభిలాషతో జనం తమ సభలకు అధిక సంఖ్యలో వస్తున్నారని వారు అంటున్నారు.

మజ్లిస్ నాయకుడు సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ ఇదేనియోజకవర్గంనుండి పోటీ చేస్తున్నారు. మజ్లిస్ ప్రచారంలో మతతత్వం ప్రధాన విషయంగాఉన్నది. పాతబస్తీలో పొరసొకర్యాల విషయమై ప్రభుత్వం బొత్తిగా శ్రద్ధచూపడంలేదని విమర్శిస్తున్నారు.

మజ్లిస్ అభిమానులు. "హమ్‌చేతీ కీహై హుక్కురానీ ఇసీ సర్ జమీన్ పే" (ఈ గడ్డను ఒకప్పుడు మేము కూడా ఏలేము)' అని ఒక పల్లవిని ఆలాపిస్తున్నారు. అంతేకాక అక్బర్ పాదుషా నుండి నిజాంనవాబు మహాబూబ్ అలీ పాషా వరకు ముస్లిం ప్రభువుల సత్కార్యాలను ఏకరువు పెడుతున్నారు.

1962 సంవత్సరం జనరల్ ఎన్నికలలో సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ, అప్పటి మంత్రి శ్రీమతి మాసూమా బేగమ్‌ను వతర్ ఘట్టినియోజకవర్గంలో ఓడించారు.

ఇక జనసంఘ్ అభ్యర్థిగా శ్రీ భగవాన్ లాల్ మేఘ్‌రాజ్ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్‌కు మజ్లిస్ నుండి కాక జనసంఘ్ నుండి తీవ్రపోటీ ఉండగలదని భావిస్తున్నారు. జనసంఘ్ ప్రముఖ నాయకులు ఈ నియోజకవర్గంలో బహిరంగ సభలలో ప్రసంగించారు. జనసంఘ్ ప్రచారంలో గోవధ నిషేధ సమస్య, సమస్తరంగాలలో కాంగ్రెస్ వైఫల్యాలు మున్నగు విషయాలు చేరి ఉన్నాయి.

గత 20 సంవత్సరాల పాలనలో దేశం సాధించిన అభివృద్ధి గురించి కాంగ్రెస్ ప్రచారం చేస్తున్నది. వ్యక్తిగతంగా మీర్ అహ్మద్ అలీఖాన్ అందరికీ అభిమాన పాత్రుడు. ఆయన నిజాయితీని ఎవ్వరూ శంకించరు. 1957, 1962 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో మలక్‌పేట నియోజకవర్గంనుండి సునాయాసంగా గెలిచారు కాని ఇప్పుడు తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపొందడం అనుభవమని అనేక మంది భావిస్తున్నారు కాని, తక్కువ నలుగురు ప్రత్యర్థుల మధ్య వోట్లు చీలిపోవడం కాంగ్రెస్‌కు అనుకూలంగా పరిణమించినా ఆశ్చర్య పడనక్కరలేదు.

మొత్తం ఐదుగురిమధ్య పోటీజరుగుతున్న ఈ నియోజక వర్గంలో, శ్రీ హోంప్రకాశ్ నిర్మల్ ఎస్. ఎస్ పి అభ్యర్థిగాను. శ్రీ సయ్యద్ అలీమహమ్మద్ హుసేన్ ఇండిపెండెంట్ అభ్యర్థిగాను ఉన్నారు. ప్రతిపక్షాల వోట్లను చీలిపడంవరకు మాత్రమే ఇద్దరు ఉపయోగ పడతారని అనుకొంటున్నారు

ఎన్నికలకోసం 4 కోట్ల బ్యాలట్ పత్రాల ముద్రణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్. ఫిబ్రవరి 6

వాలుగుకోట్లకు పైగా బ్యాలట్ పత్రాలను ముద్రించడం పూర్తి అయినది. వీటికోసం 4250 రిముల కాగితాన్ని వినియోగించారు. ఎన్నికల నిర్వాహణశాఖ అధికారుల పర్యవేక్షణ క్రింద ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ అధికారులు నిబద్ధుడి ఒక వారంరోజుల పాటు నిర్విరామంగా శ్రమించి బ్యాలట్ పత్రాల ముద్రణ కార్యక్రమాన్ని సకాలంలో పూర్తిచేసి తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకొన్నారు. బ్యాలట్ పత్రాలను జిల్లా ముఖ్యపట్టణాలకు పంపే కార్యక్రమం కొనసాగుతున్నది. వీటికోసం వివిధ జిల్లాలనుండి డిప్యూటీ తహసీల్ దార్లు నగరానికి వచ్చారు. ఈనెల 15న రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ ప్రారంభమవుతుంది.

ఆధ్యాత్మిక, భౌతిక వాదాల సమన్వయం సాధించిన మేధావి

ఖమ్మం సాహిత్యసభలో గోపీచంద్‌కు జోహారు

ఖమ్మం ఫిబ్రవరి 6

"సాహిత్య వ్యవసాయము సత్యాన్వేషణము ఆధ్యాత్మిక వాదము భౌతిక వాదముల మధ్య శ్రీ గోపీచంద్ సమన్వయం సాధించారని స్థానిక కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ ముదిగొండ వీరభద్రయ్య అన్నారు

అతని ఆలోచనా ప్రవృత్తి హేతువాదపు గట్టు తెంచుకొని అతీత మానసిక చైతన్య సాగరంగా రూపొందింది. హేతువాదానికి, ఆధ్యాత్మికానికి మధ్య వారధిని నిర్మించి గోపీచంద్ సాహిత్యంలో శాశ్వత స్థానాన్ని నడించుకున్నారని నవ్యసాహితి ఆధ్వర్యాన సమితి ఆధ్వర్యాన గోపీచంద్ సాహిత్యంపై ఏర్పాటుచేసిన గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ విరభద్రయ్య పై విధంగా అన్నారు.

శ్రీ ఊటుకూరి సత్యనారాయణ ఈ గోష్ఠికి అధ్యక్షత వహించారు. జిల్లా లోకల్ లెబ్రరి అథారిటి కార్యదర్శి శ్రీ కొర్లిమల్లి నాగేశ్వరరావు సభకు స్వాగతం చెప్పారు.

శ్రీ ముదిగొండ వీరభద్రయ్య తమ ప్రసంగంలో ఇంకా ఇలాఅన్నారు

"ప్రజాస్వామ్యంలో అన్ని రంగాలలో ప్రతివ్యక్తికీ వ్యాయం జరగాలి. ఇతరుల బాధనాన్ని సానుభూతిలోనివాలి. ఎవరికి వారు కొంత జరగాలి. "నేను చచ్చినా మారను" అని సూత్రీకరించుకొని కూర్చొన గూడదు అనేది గోపీచంద్ సిద్ధాంతం. అతని భావాలు ఎప్పటికప్పుడు ఏ విధంగా మారుతూ వచ్చినవో అతని రచనలు "మెరుపుల మరకలు" "శిథిలాలయం." "ప్రేమోపహతులు." "పొన్నుచెయ్యనిఉత రాలు." "పండిత పరమేశ్వరశాస్త్రి వీలు నామా" మొదలగు గ్రంథాలు పరిశీలిస్తే తోచవచ్చును. ఆధునిక తెలుగు రచయితలలో అగ్రభాగం బూలాన్ని ఆదుకొ తగినవారిలో శ్రీ గోపీచంద్ ఒకరు. అతని అకాల మరణం దురదృష్టకరం."

అధ్యక్షులు శ్రీ ఊటుకూరి సత్యనారాయణ శ్రీగోపీచంద్ జీవిత విశేషాలను గురించి తెల్పారు. ఈ సందర్భమున శ్రీగోపీచంద్ రచనలను, వారి రచనలపై వచ్చిన విమర్శలు ప్రశంసలు. వ్యాసాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

శ్రీ పి. శ్రీనివాసస్వామిగారి ధన్యవాదములతో సభ ముగిసినది.

రోదసిలో అణ్వస్త్రప్రయోగ నిషేధఒప్పందంపై ఇండియా త్వరలో సంతకంచేసే సూచన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 6 (యు. ఎస్. ఐ.)

విశ్వరాజ్యసమితి. రోదసిలో అణ్వస్త్రప్రయోగాన్ని నిషేధిస్తూ రూపొందించిన ఒప్పందంపై ప్రపంచదేశాలు సంతకాలు చేయడానికి ఎనిమిదిరోజులక్రితం విడుదల చేసింది. ఉన్నతాధికార స్థాయిలో ఈ ఒప్పందాన్ని ఆమోదించిన పిమ్మట భారతప్రభుత్వం ఈఒప్పందంపై సంతకం చేస్తుంది.

రాబోయే శుక్రవారంనాడు జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో ఈ ఒప్పందాన్ని పరిశీలిస్తారని తెలుస్తుంది. మంత్రివర్గం ఆమోదించిన పిమ్మట ఒప్పందంపై భారతప్రభుత్వం సంతకం చేసే తేదీని నిర్ణయిస్తారు. ఆటుతరువాత లండన్, మాస్కో, వాషింగ్టన్ నగరాలలోని భారతరాయబారులకు ఈ నిర్ణయాన్ని తెలియజేస్తారు. మూడు రాజధానీ నగరాలలోను ఒకేసారి ఈ ఒప్పందంపై సంతకాలు చేయాలని ప్రభుత్వం భావిస్తుంది.

ఈ ఒప్పందం మొత్తంమీద ఒక అభ్యుదయ చర్యయైనప్పటికీ దీనిని రూపొందించే సందర్భంలో భారత ప్రభుత్వం చేసిన కొన్ని ప్రధాన సూచనలను దీనిలో ఉటంకించనందుకు అధికార వర్గాలలో కొంత అసంతృప్తి గోచరిస్తుంది.

రోదసి అనే పదం చంద్రమండలం, తదితర మండాలకు కూడా వర్తించాలని అక్కడ జరిపే పరిశోధనలను శాంతి ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలని భారత దేశంతో పాటు ఇదే అభిప్రాయంగల మరికొన్ని దేశాలు సూచించాయి.

కాని ఈ ఒప్పందంలో వాటి నిబంధన చంద్రమండలం, తదితర మండలాలకు అణ్వస్త్రమోసుకు ప్రవేశపెట్టడాన్ని మాత్రమే నిషేధిస్తోంది.

ఆగస్టు 4వ తేదిన జరిగిన సమితి ఉపసంఘ సమావేశంలో భారతీయప్రతినిధి తమ సూచనను ఒప్పందంలో చేర్చనందుకు అసంతృప్తిని వెల్లడిస్తూ కారణాలు వివరించారు.

ఈ ఒప్పందపు ప్రస్తుత నిబంధనలను ఆమోదిస్తూ భారతదేశం సంతకం చేసినప్పటికీ, తాము సూచించిన ఇతర సూత్రాలను వ్యాయ వ్యవహారాల సంఘం ఆమోదించేటట్టు చేయడానికి కృషి చేయగలదని తెలుస్తుంది.

సంతోష్ ట్రాఫీగెలిచిన రైల్వే క్రీడాకారులకు అభినందనలు

సికిందరాబాద్. ఫిబ్రవరి 6

హైదరాబాదులో జరిగిన నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలో రెండుగోల్స్‌చేసి సంతోష్ ట్రాఫీని గెలుచుకొన్న రైల్వే క్రీడాకారుల జట్టుకు దక్షిణమధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ నేడు ఘనసన్మానం చేసింది.

ఈ సందర్భంలో సికింద్రాబాదు రైల్వే క్రికెటేషన్ క్లబ్ ఆవరణలో ఏర్పాటైన సభలో దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజరు శ్రీ డి ఎన్. చోప్డా క్రీడాకారులజట్టు సభ్యులకు విడివిడిగా కప్పులు బహుమతులు అందచేసి వారిని అభినందించారు. రైల్వే ఉద్యోగులు రైల్వేలను కాపాడగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. వివిధ క్రీడా కార్యక్రమాల విషయంలో రైల్వే అధికారులనుండి ఆతోధిక ప్రోత్సాహం కోసం సిబ్బంది కి సంబంధించిన క్రీడాకారులు ఆశించడం సహజమని అధికారులుకూడ వారి కోర్కెను మన్నించి అభిమానించడానికి వెనుకాడరని శ్రీచోప్డా తెలిపారు.

అంతకుముందు రైల్వేస్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎం. అప్రూవ్ నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో సంతోష్‌ట్రాఫీసాధించిన రైల్వే క్రీడాకారులకు స్

సాంఘిక సంక్షేమశాఖ

ఆంధ్రప్రదేశ్ సికిందరాబాద్-26 నెహ్రూనగర్ లోని ప్రభుత్వ జూనియర్ టెక్నికల్ స్కూల్ అండ్ సెంట్రల్ వర్క్‌షాపుకు అనుబంధించిన రీజనల్ ప్రీ-వొకేషనల్ ట్రయినింగ్ సెంటర్ లో ఒకజనరల్ ఎడ్యుకేషన్ సైన్స్ టీచర్ కావలెను జీతం: రు. 160-8-256-ఇబి-8-280-10-300. మరియు మామూలు అలవెన్సులు. లభ్యమయ్యే యెడల యీ పదవి షెడ్యూల్డ్ తరగతులు 1 జాతుల అభ్యర్థులకు రిజర్వు చేయబడినది. తేనియెడల రిజర్వు చేయబడ్డట్లుగా భావించవలెను. విద్యాయోగ్యతలు: ప్రధానంగా బి ఎస్‌సి (బి.ఎస్‌సి (వ్యవసాయ, బోటనీలో డిగ్రీ లేక డిప్లమాకలిగి తెలుగు. హిందీ తెలిసి వుండాలి కోరబడినది:- గుర్తించిన పాఠశాలల్లో 3 సంవత్సరాల బోధనానుభవము. వయస్సు: 30 సంవత్సరాలు.

తెల్లకాగితంపై బోధనానుభవంతో సహా పూర్తివివరములు పేర్కొనుచూ సర్టిఫికెట్ల/యోగ్యతాపత్రాల రూడి వరచే కాపీలు జతపరచిన దరఖాస్తులు సాంఘిక సంక్షేమశాఖ (సెక్షన్. ఎస్. డబ్ల్యు. 2) భారత ప్రభుత్వం న్యూఢిల్లీ 28-2-1967 వరకు అందజేయవలెను

(DA-5(14)/66)

భూముల అమ్మకం

కరీంనగర్ రోడ్‌లో మెదక్ జిల్లా సిద్దిపేట తాలూకాలో హైదరాబాద్ నుండి 44 మైళ్ళ దూరంలో చెలువుకట్ట క్రింద నదికి సమీపంలో, కానికలిగియున్న 20 ఎకరముల తరి వ్యవసాయభూమి అమ్మకానికి వున్నది

సంప్రదించండి
అబ్దుల్ గఫూర్ అండ్ సన్స్
గవర్నమెంట్ లక్షసీర్స్
ఫిత్రాబజార్, హైద్రాబాద్ (ఆ.ప్ర)

రు. 10/-కే రేడియో

క్యాటరీ సెల్సుతో పనిచేసే పోకెట్ ట్రాన్సిస్టర్ మా అపూర్వమైన స్కీముపై రు. 10/- మాత్రమే లభించగలదు. విశాఖపట్నం లో తయారయ్యాయి.

ప్రపంచంలో ఎక్కడయినా ప్రసారమయ్యే సంగీతం. వార్తలు మొదలైనవి వినవచ్చును. పోస్టేజీ ప్యాకింగుకు రు. 2-50 అదనం వి.పి.పి కి క్రాయంది ఆర్డరుతోపాటు పంపితే తరవాత ఇవ్వబడును.

AMERICAN TRADING AGENCY, DURGIANA (R-2) AMRITSAR.

అంజలి

జనరల్ బజార్ · సికిందరాబాద్
ఫోన్: 74815
నేడు, రేపు, గురువారం
ఉ. 10-30 ఆటలు

"శాంతి నివాసం"

బాగేశ్వరరావు, రాజులోచన, దేవిక, రేలంగి

రేట్లు: 0-50 పైసలు. రు. 1/- 1-40 1-80

నేడే చూడండి!

అందరూ చూడవలసిన చిత్రం!

కమలా ఎమ్. ప్రొడక్షన్స్

తేత మనసులు

డైరెక్షన్: కృష్ణన్ పంజు

నవయుగ

దీపక్-హైద్రాబాద్
ఉ.10, 5.45, 9.20
ప్రభాత్-ఖమ్మంమెట్టు
అశోక్-నిజామాబాద్
లక్ష్మి-రామవరం రోజ్-కరీంనగర్
నరసింహా-వాగాన్ నవపాగర్

పల్లెటూరి మాస్వయంగా టిబెట్ సమస్యను సమితికి నివేదించే సూచన

సిమ్లా, ఫిబ్రవరి 6 (యు ఎన్. ఐ)

టిబెట్ స్వాతంత్ర్య సమస్యను దలైలామా స్వయంగా అక్కరాజ్యసమితికి నివేదించాలని ఆశిస్తున్నట్టు తెలుస్తుంది.

ప్రత్యక్షంగా ఇందునిమిత్తం న్యూయార్కు వెళ్ళడానికి అవసరమైన చర్యలను తీసుకొంటున్నట్టుదలై లామాయు. ఎన్. ఐ ప్రతినిధికి చెప్పారు.

టిబెట్‌కు వైశాఖ పరిపాలనాధికారం నుండి విమోచనం కలిగించే సందర్భంలో ప్రపంచ దేశాలసహకార సానుభూతులను పొందడానికి సమితిసర్వ ప్రత్యక్షమా వెళానికి తాత్కాలికంగా టిబెట్ దేశపు దయనీయగాథను వివరించాలని దలైలామా నిర్ణయించుకొన్నారు.

ప్రస్తుతం చైనాలో కొనసాగుతున్న అంతర్యుద్ధం చైనీయుల టిబెట్ దేశస్తుల మధ్యగల అగాధాన్ని మరింత విస్తృతం చేసిందని దలైలామా చెప్పారు.

రెడ్ గార్డ్సు టిబెట్‌లో కొనసాగిస్తున్న చర్యల ఫలితాంశంగా టిబెట్ దేశస్తులకు చైనీయుల పట్ల ద్వేషం ప్రబలింది.

టిబెట్‌కు స్వాతంత్ర్యం సిద్ధించిన విమ్మట సమితిలో సభ్యత్వం గైకొనే విషయంలో నిర్ణయం గైకొనవచ్చునని ఆయన అన్నారు. టిబెట్ దేశానికి స్వాతంత్ర్యావతరణ జరిగిన తరువాత. ఈ దేశ ప్రజలు ప్రపంచ సంస్థతో సంబంధం లేకుండా ఒంటరిగా మనజాలరని ఆయన అభిప్రాయపడ్డారు.

ఆయన న్యూయార్కు పర్యటనకు ఎప్పుడు బయలుదేరేదీఇంకా ఇదమిత్థంగా తేలలేదు. కానిఆయన ఈ పర్యటనకై యెక్కువ ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

పాల్వంచలో పోటీచేసే మితవాద కమ్యూనిస్టు అభ్యర్థిపై దౌర్జన్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (పి. టి. ఐ)

కొత్తగూడెంలో వామపక్ష కమ్యూనిస్టులు నిన్న జరిపిన దాడిలో సింగరేణి కాలరీ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ యం. కొమరయ్య మరి ఇద్దరు మితవాదపక్ష కమ్యూనిస్టులు గాయపడ్డట్టు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ఒక ప్రకటన చేసారు.

పాల్వంచ అసెంబ్లీనియోజకవర్గంలో శ్రీ కొమరయ్య మితవాదపక్ష కమ్యూనిస్టు అభ్యర్థిగాపోటీచేస్తున్నట్టు ఆయన చెప్పడంతోరు వామపక్ష కమ్యూనిస్టు నాయకుడు శ్రీసుందరయ్య ప్రసంగించనున్న ఎన్నికల ప్రచారసభ సందర్భంలో వామపక్ష కమ్యూనిస్టులు ఒక ఊరేగింపును నిర్వహించారు. దాని లో పాల్గొన్న పార్టి కార్యకర్తలు శ్రీ కొమరయ్యపైన మితవాద కమ్యూనిస్టు కార్యకర్తలపైన జరిగిన దాడిలో శ్రీ కొమరయ్య తలకు బలమైనగాయం తగిలిందనీ ఇద్దరు మితవాద కమ్యూనిస్టు కార్యకర్తలుకూడా గాయపడ్డారని డాక్టర్ గౌడ్ ప్రకటనలో తెలిపారు. ఈ దాడిపట్ల నిరసన ప్రకటించడానికై సింగరేణి కాలరీల కార్మికులు పనికి గైర్‌హాజరై ఊరేగింపు బహిరంగసభ జరిపినట్టు ఆయన పేర్కొన్నారు.

జనసంఘ, ఎస్.ఎస్.పి కార్యకర్తల కొట్లాటలో 8 మందికి గాయాలు

మీరాపీర్, ఫిబ్రవరి 6 (యుఎన్ ఐ)

జనసంఘం, సంయుక్త సోషలిస్ట్ పార్టీ కార్యకర్తలమధ్య గత శనివారం నాడు ఇక్కడ జరిగిన కొట్లాటలో 8 మందికి గాయాలుతగిలినవి.

యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రంజిత్ కుమార్ రెడ్డి మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (పిటిఐ)

ఉస్మానియా యూనివర్సిటీవిద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ రంజిత్‌కుమార్ రెడ్డి నేడు ఇక్కడ మృతి చెందారు. ఆయన ఆత్మహత్య చేసుకొన్నట్టు అనుమానించబడుచున్నది. రంజిత్ కుమార్ రెడ్డి బి ఎస్ సి రెండవ సంవత్సరం విద్యార్థి ఈ తెల్లవారుజామున 3-30 లకు ఆయన తన గదిలో ప్రాణాపాయ స్థితిలో ఉండగా ఇతరులు చూచి ఆస్పత్రికి తీసుకొని వెళ్ళుతుండగా దారిలో మరణించారు. తర్వాత శ్రీ రంజిత్ కుమార్ రెడ్డి గదిలో దొరికిన ఒక చీటీలో జీవితం అంతంచేసుకొనడానికై తాను విషయం తీసుకొన్నట్టు ఆయన వ్రాసారని తెలుస్తున్నది శ్రీ రెడ్డి మృతి వార్తవిని విద్యార్థులలో పెక్కు మంది తరగతులకు హాజరు కాలేదు.

యూనివర్సిటీ విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ వి సత్యహరాయణరెడ్డి శ్రీరంజిత్‌కుమార్ రెడ్డిని ఒక విద్యార్థి నాయకుడుగా మా విద్యార్థి ఉద్యమాల కోసం దీక్షతో నిర్విరామంగా కృషి చేసిన వ్యక్తిగానూ అభివర్ణిస్తూ ఆయన సేవానిరతికి జోహార్లు అర్పించారు. అఖిల భారత యూనివర్సిటీ విద్యార్థుల జాతీయ మండలి అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు శ్రీ రంజిత్ కుమార్ రెడ్డి మృతిపట్ల సంతాపం ప్రకటించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘ కార్యదర్శి రంజిత్‌కుమార్ రెడ్డి మృతిపట్ల సంతాపం ప్రకటించడానికై రేపు సాయంత్రం 4 గంటలకు న్యూసైన్స్ కాలేజి ఆవరణలో విద్యార్థి సంఘాల ప్రతినిధుల సమావేశం జరుగుతుందని న్యూసైన్స్ బ్రదుకా యూనివర్సిటీ మహిళా కళాశాల విద్యార్థి సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ఒక సంయుక్త ప్రకటన చేసారు.

ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి ఎన్నికల పర్యటన

ఖమ్మం, ఫిబ్రవరి 6 (పిటిఐ)

ఖమ్మం, మధిర, కారేపల్లి, తల్లడ, తల్లంపాడు ప్రాంతాలలోనిన్న జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారసభలలో రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటుచేయవలసిందని వోటర్లకు విజ్ఞప్తిచేసారు

కేంద్రంలోను, రాష్ట్రములోనుస్థిర ప్రభుత్వాలు ఏర్పాటు కావలసినందుకై ఎన్నికలలో కాంగ్రెసును బలపర్చవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. ఖమ్మంజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ లక్కిరెడ్డి సరవయ్య, పి. సి. సి. కార్యదర్శి శ్రీ శీలం సిద్ధారెడ్డి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెంట ఉన్నారు.

అనుమతి లేకుండా గోడలపై నినాదాలు వ్రాయడంపై నిషేధం

హైదరాబాద్, ఫిబ్రవరి 6

జనరల్ ఎన్నికలలో నగర నియోజకవర్గాల నుండి పోటీచేస్తున్న అభ్యర్థులలో కొందరు వారి అనుయాయులు ఎన్నికల ప్రచారంలో ఒక భాగంగా నగరంలోని ప్రైవేటు ప్రభుత్వ భవనాల గోడలపై పోస్టర్లు అంటించడం, నినాదాలు మొదలైన వాటినివ్రాయించడం ప్రారంభించినట్టు తన దృష్టికి వచ్చినట్టు హైదరాబాదు, సికిందరాబాదు నగరాల పోలీసు కమీషనర్ ఒక ప్రకటన చేసారు. ఈ సందర్భంలో పిర్యాదులుగా అందినట్టు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. గోడలు అందవిహీనంకావడానికి తోడ్పడే చర్యలు.

గోడలమీద పోస్టర్లు అంటించడం, నినాదాలు వ్రాయడం మొదలైనవి హైదరాబాదు పోలీసు చట్టంలోని 66 వ నిబంధనక్రింద నేరంగా పరిగణించబడతాయన్నారు. ప్రైవేటు, పబ్లిక్ భవనాలయజమానులు అధికారులనుండి లిఖితపూర్వకంగా అనుమతిపొందిన మీదట భవనాల గోడలపై నినాదాలనువ్రాయడం పోస్టర్లు అంటించడం చేయవచ్చునని అందుకు భిన్నముగా ప్రవర్తించిన వారిపై చట్టరీత్యా చర్యలు గైకొనడం జరుగుతుందని పోలీసు కమీషనర్ హెచ్చరికచేసారు

ధర్మసాగరంలో చెరువు తూము తలుపులను పగులగొట్టాలని యత్నం

గుంపును చెదరగొట్టడానికి పోలీసుల కాల్పులు

హైదరాబాద్ ఫిబ్రవరి 6 (యుఎన్ ఐ)

వరంగల్ జిల్లాలోని ధర్మసాగరం గ్రామంలో పొలాలకు నీరు పారించుకోవడంకోసం నేటి మధ్యాహ్నం చెరువు తూము తలుపులను పగులగొట్టడానికి ప్రయత్నించిన గుంపుపై పోలీసులు మూడు సార్లు బాణీ తూటాలతో కాల్పులు జరిపారు.

ఈ కాల్పులవల్ల ఎవరికీ ఎట్టి హానికలుగలేదని ఇక్కడికి నేటిరాత్రి అధికారికంగా అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

బాలికను హత్యచేసిన నేరంపై ఉపాధ్యాయునికి మరొకరికి మరణశిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, ఫిబ్రవరి 6

రత్నాబాయ్ హత్యకేసులో ముద్దాయిలు అయిన జి. రామిరెడ్డి, అతని ఉపాధ్యాయుడు సంజీవమ్మలు దోషులుగా నిర్ణయించి వారిద్దరికి మరణశిక్షవిధించు సికింద్రాబాద్ ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి శ్రీ జె. ఎన్. వాత్రా తీర్పు తీర్చు చెప్పారు.

సికింద్రాబాదులోని ఒక బ్యాంకులో బంట్రోతుగా పనిచేస్తున్న అందనయ్య కుమార్తె రత్నాబాయ్ అనే పన్నెండేళ్ళ బాలికను ముద్దాయిలు హత్య చేసారనడానికి సాక్ష్యాధారాలు కలవని న్యాయమూర్తి చెప్పారు.

న్యాయమూర్తి 47 పేజీల తీర్పును చదివిన అనంతరం, హైకోర్టులో అపీలు దాఖలుచేసుకొనడానికి ముద్దాయిలకు 7 రోజుల వ్యవధి ఇచ్చారు.

ముద్దాయిలలో ఒకరైన సంజీవమ్మ జమిసాన్‌పూర్ లోని ఒక పాఠశాలలో టీచర్.

ముద్దాయిలు, రత్నాబాయ్ వంటి మీదనున్న నగలను దొంగలించినందుకు, భారత శిక్షా స్మృతిలోని 379వ సెక్షన్ క్రింద దోషులని న్యాయమూర్తి తమ తీర్పులో చెప్పారు ఈ నేరంక్రింద మొదటి ముద్దాయి రామిరెడ్డికి 3 సం. వత్సరాల కఠినశిక్ష రెండవముద్దాయి సంజీవమ్మకు వాలుగేళ్ళ కఠినశిక్ష విధించారు.

న్యాయమూర్తి ప్రాసిక్యూషన్ సాక్ష్యాన్ని సంగ్రహంగా పేర్కొంటూ, రత్నాబాయ్ నగలను కాజేసే ఉద్దేశంతో ముద్దాయిలు ఆ బాలికను తమ ఇంటికి తీసుకొనివచ్చి, తమ కోర్కెను నెరవేర్చుకొనడానికిఆబాలికనుహత్యచేసి బాలిక శవాన్ని తమ ఇంట్లో పూడ్చిపెట్టినట్టు సాక్ష్యాధారాలు రుజువు చేస్తున్నాయని తీర్పులో చెప్పారు శవాన్ని కట్టివేసిన తిరుశవాన్ని గోనెసంచిలో పెట్టి, నదిలో చేలనుత్రవ్వి గోనెసంచిని పాతిపెట్టిన తరహానుబట్టిచూడగా, ఇదంతా ఒకరికంటె ఎక్కువమంది కలసి చేసినవని అనే విషయం రుజువు అవుతున్న దనిచెప్పారు. ప్రాసిక్యూషన్ సాక్ష్యం, ముద్దాయిలు నేరం చేశారని ద్రువపరుస్తున్నదని న్యాయమూర్తి చెప్పారు

సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ డి యాదగిరెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ జి. వై. కృష్ణమూర్తి, శ్రీ హరనాథ్‌ల సహాయంతో ఈ కేసును దర్యాప్తు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ యం. ఎస్. రాజలింగం, శ్రీయుతులు అయ్యన్న పంతులు జి. మనోహర్ - హాయంలో ప్రాసిక్యూషన్ నిర్వహించారు. మొదట ముద్దాయి జి రామిరెడ్డి తరపున అడ్వొకేట్ శ్రీ మహమ్మద్ ఉస్మానియా వాదించారు. కోర్టువారు నియమించిన అడ్వొకేట్ శ్రీ అనంతరావు రెండవముద్దాయి సంజీవమ్మ తరపున వాదించారు.

ఎన్నికల కొట్లాటలో తుపాకి కాల్పులు: ముగ్గురికి గాయాలు

జలంధర్, ఫిబ్రవరి 6 (పిటిఐ)

హోషియార్‌పూర్ జిల్లా లోని మియాని గ్రామంలో నిన్న ఎన్నికల కొట్లాట సంభవించి ఒక వర్గం వారు తుపాకులతో కాల్పులు జరపడం వల్ల ముగ్గురు గాయపడ్డారు. గాయపడిన వారిని అనుప్రతిలో చేర్చారు

కాంగ్రెస్, స్వతంత్రపార్టీల రెంటికీ సమానంగా కంపెనీల విరాళాలు

బొంబాయి, ఫిబ్రవరి 6 (యు.ఎన్ ఐ)

గత ఎన్నికలలో వ్యాపార కంపెనీల నుండి కాంగ్రెస్, స్వతంత్ర పార్టీలకు లభించిన నిధులు 70: 30 నిష్పత్తిలో ఉండగా ఈ పార్టీ దాదాపు 50: 50 నిష్పత్తి లో ఉన్నట్టు అక్కడ జరిపిన పరిశీలనలో వెల్లడైనది.

స్కాందియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ ఆ రెండు పార్టీలకుచేర రెండు లక్షలూ విరాళంగా ప్రకటించింది. అశోక్ సిమెంట్ కంపెనీవారు కాంగ్రెసుకు ఐదులక్షలరూపాయలు స్వతంత్రపార్టీకి నాలుగులక్షల రూపాయలు విరాళాలు ఇచ్చారు. ఇదేరీతిలో దాదాపు అన్ని పైవేటు సంస్థలూ ఆ రెండు పార్టీలకూ ఎన్నికల ఖర్చుకుగాను విరాళాలు ఇచ్చారు.

అతివాద కమ్యూనిస్ట్ పార్టీవారిపై దాడులు జరుగుతున్నట్టుఆరోపణ

విజయవాడ, ఫిబ్రవరి 6 (యు ఎన్. ఐ)

అతివాద కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులపైన, కార్యకర్తలపైన "కాంగ్రెస్ గుండాలు" విపరీతంగా దాడులు జరుపుతున్నారని పార్టీ రాష్ట్రశాఖ కమిటీ నిన్న ఒకప్రకటన చేసింది.

పెక్కు సందర్భాలలో పోలీసులు కూడా నిర్దక్షిణ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆప్రకటనలో పేర్కొన్నారు.

తమ ఎన్నికల సభలను విచ్ఛిన్నం చేసిన సంఘటనలను కార్యకర్తలపై దౌర్జన్యం జరిపిన సంఘటనలూ ఆ పార్టీ తన ప్రకటనలో వివరించింది.

తెలంగాణా తదితర భూస్వాముల నుండి తుపాకులు మొదలైనవి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు నీతి కల్పించాలని ఆపార్టీ కోరింది.

వివాహాది శుభకార్యాలకు

బనారస్, కాంచీపురం, ధర్మవరం చీరలు

సరసమైన ధరలకు లభించును

వెంకటరమణ బనారస్ సిల్క్ హౌస్

ఆంధ్ర బ్యాంక్ ఎదుట సికింద్రాబాద్

ఫోన్: 76548

మీకుమంచి బహుమతి!



మోడల్ నంద ట్రాన్సిస్టర్

సి-బ్యాండ్-అల్ వేవ్ తిమకొని వెళ్ళుటకు తగిన ట్రాన్సిస్టర్లు

ధర: రు: 125/- మాత్రమే

లెదర్ కేసు & స్థానికపన్నులు మొదలగునవి అదనం

బుకింగు

రేడియో వేదర్స్

సై. ఎమ్. సి. ఎ. సెంటర్, నారాయణగూడ హైదరాబాద్

ఎక్జిబిషన్‌లో సాలిటెస్ట్ కాలేజి గేటు ఎదుటవున్న మా స్టాల్‌కు దయచేయండి.

తయారీ చేయువారు

గోల్డెన్ రేడియో కార్పొరేషన్

56632 ఖుతుబ్ రోడ్-ఫస్ట్-కరీంనగర్ సమలానగర్-ఢిల్లీ

(Interads)

మనోహర్

నేడు, రేపు గురువారం ఉ. 10-30 ఆటలు:

మోడరన్ థియేటర్స్

"అపూర్వ చింతామణి"

కాంతారావు నిత్యనారాయణ, గుమ్మడి, హరనాథ్, దేవిక, గిరిజ, రమణారెడ్డి.

నేడే చూడండి! నేడే చూడండి!

రచనకర్తృత్వం చిత్రపు నారాయణమూర్తి · సంధ్యాగ

బసంత్ హైద్రాబాద్ | అలంకార్ సికింద్రాబాద్ | శ్రీనివాస్ వరంగల్

రోజూ 3 ఆటలు: 2-00, 6-00, 9-30

ఆకాశవాణి

బుధవారం 8-2-1967

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-00 వందేమాతరం, మంగళధ్వని కార్యక్రమవివరణ 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మాక్తిముక్తావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 ఎ. మృణాళిని 7-45 శాస్త్రీయసంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 డి. ఆర్. పార్యటికర్ 9-00 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి కిలే) 1-00మహిళా సమాజం శ్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపథి సే 1-50 తెలుగులో వార్తలు2-00 వాతావరణ సూచన లలిత సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20కన్నడపాటలు 2-30 ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 5-50 పద్య పఠనం 6-00 ఆంగ్లములో వార్తలు6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-30 భారత దర్శనం 7-35 చిత్రసీమ 7-45 కాలచక్రం: జరుగుతున్న సంఘటనలు 7-55 విరామసంగీతం 8-00 దైవికం నాటిక 8-30 9-00 ఆంగ్లములో వార్తలు 9-15ఉర్దూలో వార్తలు 9-45 డి.ఆర్ పార్యటికర్ 10-00 నవరసి ఉర్దూలో కార్యక్రమం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణమాచన. జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

333.3 మీ (900 కిలోసై)

సా: 5-30 నుండి రా: 10-40 వరకు శనివారములు మాత్రము

సా: 5-30 నుండి రా: 11-10 వరకు

విశాఖపట్నం

322.5 మీ (930 కిలోసై)

సా: 5-30 నుండి రా: 10-40 వరకు

89.42 మీ (3355 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే)

ఉ: 6-00 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే)

11-45 క్లారినెట్: నిలయ విద్యార్థి సుడు ప్రసార సమాప్తి.

12-30 హైదరాబాద్ ఎవలె 2-10 వాద్య సంగీతం 2-20 హైదరాబాద్ ఎ వలె 2-50 ప్రసారసమాప్తి.

62.50 మీ (4800 కిలోసై)

సా: 5-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 9-20 విరామ సంగీతం (ఢిల్లీ నుండి కిలే) 9-30 హైదరాబాద్ ఎ వలె 9-45 ఎ. మృణాళిని 10-30 హైదరాబాద్ ఎ వలె 10-40 వాతావరణ సూచన. జనగణమన. ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-00 వందేమాతరం, శుభోదయం, ప్రసారవిశేషాలు6-10భక్తిరంజని (హైదరాబాద్ నుండి కిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45మాక్తిముక్తావళి (హైదరాబాద్ నుండి కిలే) 6-50బజారు దరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు7-15 హైదరాబాద్ ఎ వలె 7-45 హిందీ పాఠం 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసారసమాప్తి

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి కిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణమాచన. ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలితసంగీతం. పద్యపఠనం6-00ఆంగ్లంలో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందము 6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6-30 వంట సీమలు, 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వలె 7-30 మారవలసిన సాంఘిక ఆచార వ్యవహారాలు 7-40 ఈవెల పాట7-45 లలిత సంగీతం 8-00 నాటిక హైదరాబాద్ నుండి కిలే) 8-30 చిత్రతరంగిణి ఫిల్మ్‌సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-30 విరామసంగీతం 9-30 ఢిల్లీనుండి అమృత వర్షిణి: ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన. ప్రసార సమాప్తి.

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of the Deccan Chronicle Press, 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.

10-2-67 శుక్రవారం గొప్ప విడుదల

కాంతారావు, కృష్ణకుమారి, సుకన్య, సంధ్యారాణి, నెల్లూరు కాంతారావు

రీగల్ ఖైరతాబాద్ | రాహత్ ఖుషీరాబాద్ | అంజలి సికింద్రాబాద్

మరియు రామా - వరంగల్